
ఆంధ్రజ్యోతి
ఉష్ణోగ్రతలు | గరిష్ఠం : 26.0 | కనిష్ఠం : 22.0
ANDHRAJYOTHY 5





నారాయణపేట జిల్లా గుండుమాల్‌లో జరిగిన రాష్ట్ర స్థాయి వాలీబాల్ పోటీల్లో విజేతగా నిలిచిన ఉమ్మడి జిల్లా బాలికల జట్టు(ఫైల్)



హెచ్‌సీఏ అండర్-19 టోర్నీలో రన్నర్‌గా నిలిచి ఉమ్మడి జిల్లా జట్టు(ఫైల్)

క్రీడల్లో సత్తా

- ఉమ్మడి జిల్లాలో క్రీడా రంగానికి పూర్వ వైభవం
- క్రీడల్లో మెరిసిన ఆటగాళ్లు
- రాష్ట్ర, జాతీయ స్థాయిలో పతకాల పంట
- 20 ఏళ్ల తరువాత రంజీ జట్టుకు జిల్లా క్రీడాకారుడు
- 100 మందికి పైగా జాతీయ స్థాయికి

ఆంధ్రజ్యోతి రౌండప్ 2024

క్రీడా రంగంలో ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాకు పూర్వవైభవం వచ్చింది. 2024లో పతకాల పంట పండింది. జిల్లాలో క్రీడలు నిర్వహించడంతో పాటు పోటీల్లో జిల్లా క్రీడాకారులు సత్తా చాటారు. మహబూబ్‌నగర్, నారాయణపేట, నాగర్‌కర్నూల్, జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రాల్లో వివిధ రాష్ట్ర స్థాయి పోటీలు అట్టహాసంగా నిర్వహించారు. సీఎం కప్ పోటీలు పండుగ వాతావరణంలో నిర్వహిస్తున్నారు. ఉమ్మడి జిల్లాలో జరిగిన క్రీడలు, వచ్చిన పతకాలపై ఇయర్ రౌండప్..

మహబూబ్‌నగర్ స్పోర్ట్స్, డిసెంబరు 27(ఆంధ్రజ్యోతి): ఉమ్మడి జిల్లాలో 2024లో రాష్ట్ర, జాతీయ, సౌత్‌జోన్ క్రీడా పోటీలు అట్టహాసంగా జరిగాయి. ఆయా పోటీల్లో ఉమ్మడి జిల్లా పలు పతకాలను కైవసం చేసుకుంది. మహబూబ్‌నగర్ స్టేడియంలో సౌత్‌జోన్ నెట్‌బాల్, రాష్ట్రస్థాయి బాస్కెట్‌బాల్, హ్యాండ్‌బాల్, ఖోఖో, కబడ్డీ, నెట్‌బాల్, రగ్బీ, రీజినల్ ఫారెస్ట్ స్పోర్ట్స్ మీట్ పోటీలు నిర్వహించారు. ఉమ్మడి జిల్లా వివిధ రాష్ట్ర స్థాయి పోటీలకు వేదిక కాగా, కోస్గి పట్టణం జాతీయ స్థాయి వాలీబాల్ పోటీలకు వేదికైంది.

మహబూబ్‌నగర్ జిల్లాలో..

- మహబూబ్‌నగర్ జిల్లా నెట్‌బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని ఇండోర్ స్టేడియం గ్రౌండ్‌లో ఈ ఏడాది జనవరి 13 నుంచి 16వ వరకు

(మిగతా 6లో..)

రాష్ట్ర స్థాయి పోటీల్లో విజయం

2024లో ఉమ్మడి మహబూబ్‌నగర్ జట్లు రాష్ట్ర స్థాయి టోర్నీలో సత్తా చాటింది. క్రికెట్, వాలీబాల్, కబడ్డీ, నెట్‌బాల్, ఖోఖో, ఫుట్‌బాల్, బాస్కెట్‌బాల్, రెజ్లింగ్, రగ్బీ తదితర క్రీడా అంశాల్లో విజయం సాధించాయి. ఆర్చరీ, అథ్లెటిక్స్, తైక్వాండో, గో-గేమ్, కరాటే తదితర వ్యక్తి గత క్రీడల్లో క్రీడాకారులు పతకాలు సాధించారు. క్రికెట్‌లో జిల్లా కేంద్రానికి చెందిన గణేష్ 20 ఏళ్ల తరువాత రంజీ జట్టులో చోటు సాధించాడు. కబడ్డీలో పాండునాయక్, గంగా జాతీయ స్థాయి పోటీల్లో సత్తా చాటారు. ఆర్చరీలో విష్ణువర్ధన్, సుజాత, సునీత, రమావత్ రవి జాతీయ స్థాయిలో పతకాలు సాధించారు. అథ్లెటిక్స్‌లో మహేశ్వరి జాతీయ స్థాయిలో స్వర్ణ పతకం సాధించగా, రాష్ట్ర స్థాయి పోటీల్లో కె.శివ, జ్ఞానేశ్వర్, రమ్యశ్రీ, లింగం, నిఖిల్ స్వర్ణ పతకాలు కైవసం చేసుకున్నారు.

- బాస్కెట్‌బాల్‌లో జ్యోతి, ప్రియాంక, సాయినిఖిత, అర్పిత, లక్కి, ధ్రువ, రాంచరణ్, వాలీబాల్‌లో మహ్మద్‌షఫీ, షైబాజ్, నాగచరణ్‌తేజ, షాహెద్, అస్రార్, ఫుట్‌బాల్‌లో మహ్మద్ ముస్తాఫా జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొన్నారు. దాదాపు 100కు పైగా క్రీడాకారులు జాతీయ స్థాయికి ఎంపికయ్యారు.

మన్మోహన్‌సింగ్ రాకతో..

దశ మారిన ధర్మాపూర్

- 2004 జూలై ఒకటిన గ్రామానికి వచ్చిన నాటి ప్రధాని
- ఆత్మహత్య చేసుకున్న రైతు కుటుంబాలతో మాటామంతి



ఆత్మహత్య చేసుకున్న రైతు కుటుంబంతో మాట్లాడుతున్న మన్మోహన్‌సింగ్(ఫైల్)

7

వామ్మో..!

బకాయిలు బండెడు

- పేరుకుపోయిన ప్రభుత్వ శాఖల విద్యుత్ బిల్లులు
- మహబూబ్‌నగర్ జిల్లాలో రూ.152.81 కోట్లు పెండింగ్

7



మహబూబ్‌నగర్ పట్టణంలోని విద్యుత్ శాఖ కార్యాలయం

వ్యవసాయ కార్మికులకు

రూ.12 వేలు ఇవ్వాలి

- రౌండ్ టేబుల్ సమావేశంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పి.నరసింహ

6



నాగర్‌కర్నూల్‌లో నిర్వహించిన సమావేశంలో మాట్లాడుతున్న పి.నరసింహ

కబడ్డీ కబడ్డీ

- సీఎం కప్ రాష్ట్ర స్థాయి పోటీలను ప్రారంభించిన డీవైఎస్‌వో శ్రీనివాస్
- 33 జిల్లాల నుంచి 850 మంది క్రీడాకారులు హాజరు
- మహిళల్లో మహబూబ్‌నగర్, పురుషుల్లో నాగర్‌కర్నూల్, వనపర్తి, గద్వాల జట్లు శుభారంభం



తలపడుతున్న మహబూబ్‌నగర్, వనపర్తి పురుష జట్లు

మహబూబ్‌నగర్ స్పోర్ట్స్, డిసెంబర్ 27 (ఆంధ్రజ్యోతి): మహబూబ్‌నగర్ జిల్లా క్రీడా శాఖ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలో శుక్రవారం 'సీఎం కప్' రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలు ప్రారంభమయ్యాయి. పట్టణంలోని ఇండోర్ స్టేడియంలో పోటీలను డీవైఎస్‌వో శ్రీనివాస్ ప్రారంభించారు. ముందుగా భారత మాజీ ప్రధాని డాక్టర్ మన్మోహన్‌సింగ్ మృతికి రెండు నిమిషాలు మౌనం పాటించారు. అనంతరం

(మిగతా 6లో..)



సమావేశంలో మాట్లాడుతున్న న్యాయ సేవాధికార సంస్థ ప్యానెల్ లాయర్ కృష్ణయ్య

చర్యలు తప్పవు

- పౌరులు చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడొద్దు..
- న్యాయ సేవాధికార సంస్థ ప్యానెల్ లాయర్ కృష్ణయ్య

6

మిరప రైతు కన్నీటి వ్యథ

- ఎకరాకు పది క్వింటాళ్లు దాటని దిగుబడులు
- రూ.10 వేలకు పడిపోయిన క్వింటాల్ ధర
- పెట్టుబడి ఎకరాకు రూ.1.5 లక్షల పైనే
- కూలి చెల్లించేందుకు తప్పని ఇబ్బందులు

6



గద్వాల మండలం కుర్వపల్లి శివారులో మిరపను గ్రేడింగ్ చేస్తున్న మహిళలు

మిరప రైతుకు కష్ట నష్టాలు తప్పడం లేదు. ఇటు దిగుబడులు రాక.. అటు ఆశించిన ధరలు పలుకక కష్టాల సుడిగుండంలో కర్షకుడు ఆగమాగం అవుతున్నాడు. కన్నీటి వ్యథతో ఆందోళన చెందుతున్నాడు. జోగులాంబ గద్వాల జిల్లా పరిధిలో మొత్తం 45,382 ఎకరాల్లో రైతులు మిరప పంటను సాగు చేయగా.. ఆశించిన దిగుబడులు రాలేదు. గతం కంటే ఈ ఏడాది 30 వేల నుంచి 50వేల వరకు అధికంగా పెట్టుబడి ఖర్చు పెరిగింది. గిట్టుబాటు ధరలైనా వస్తాయనుకుంటే అదీ లేక ఏం చేయాలో దిక్కుతోచని స్థితిలో పడ్డాడు.

- అయిజ టౌన్, (ఆంధ్రజ్యోతి)

వినతుల వెల్లువ

- ప్రజలకు అందుబాటులోనే కోర్టు ఉండాలి
- ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలి
- మన్మోహన్ సింగ్ మరణంతో అధికారిక కార్యక్రమం రద్దు చేసుకున్న కేంద్ర మంత్రి
- కేంద్ర మంత్రి బండి సంజయ్‌తో సమస్యలు ఏకరువు



కేంద్ర మంత్రికి వినతి పత్రం ఇస్తున్న ఉపాధ్యాయ సంఘం నాయకుడు శ్రీధర్‌రెడ్డి

గద్వాల, డిసెంబరు 27 (ఆంధ్రజ్యోతి): గద్వాలకు వచ్చిన కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్‌కు సమస్యలతో కూడిన వినతి పత్రాలు వెల్లువెత్తాయి. శుక్రవారం జిల్లాలోని గట్టు మండలంలో అధికారిక కార్యక్రమంలో భాగంగా గద్వాలకు వచ్చారు. మాజీ ప్రధాన మంత్రి డాక్టర్ మన్మోహన్ సిం గ్ మరణంతో కార్యక్రమాలు రద్దు అయ్యాయి. దీంతో డీకే బంగ్లాకు వచ్చిన ఆయనకు జిల్లా ప్రధాన కార్యదర్శి డీకే స్నిగ్ధారెడ్డి ఘనంగా స్వాగతం పలికి మంత్రిని శాలువాతో సత్కరించారు.

ఈ సందర్భంగా న్యాయవాదులు మంత్రిని కలిశారు. జిల్లా కోర్టును గద్వాల పట్టణంలోని పీజేపీలో నిర్మించాలని ఇందుకోసం సహకరించాలని వారు కోరారు. గద్వాలకు ఎనిమిది కిలోమీటర్ల దూరంలో స్థలం చూపిస్తున్నారని, అది ఆమోదయోగ్యంగా లేదని వివరించారు. దీంతో మంత్రి సమాధానమిస్తూ ప్ర జలకు కోర్టు భవనం అందుబాటులో ఉండా లని, పీజేపీ.. లేదంటే పట్టణానికి సమీపంలోనే ఉండేవిధంగా అధికారులు పరిశీలన చేయాలని ఆయన సూచించారు. ఇందుకోసం సహకరిస్తానని హామీ ఇచ్చారు. అదేవిధంగా తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్షుడు శ్రీధర్‌రెడ్డితో పాటు ఉపాధ్యాయులు వినతి పత్రం అందించారు. నూతన జాతీయ విద్యా విధానం అమలు చేయాలని కోరారు. ఆదాయ పన్ను మినహాయింపు పరిమితిని రెండు స్లాబ్‌లలో రూ. ఐదు లక్షల వరకు పెంచాలని వారు కోరారు. జీవో నెంబరు 317 బాధిత ఉద్యోగ జేఏసీ నాయకుడు నరేష్‌కుమార్ మంత్రిని కలిసి సమస్యను వివరించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన 48గంటల్లో 317 జీవో బాధితులకు స్థానికత కల్పిస్తామని హామీ ఇచ్చారని వివరించారు. కానీ ఏడాది గడిచినా న్యాయం జరగలేదని మంత్రి దృష్టికి తెచ్చారు. దీనిపై తప్పక స్పందిస్తామని, న్యాయం జరిగే విధంగా చూస్తామని మంత్రి హామీ ఇచ్చారు.

మంత్రి వెంట బీజేపీ జిల్లా అధ్యక్షుడు రామచంద్రారెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి రవికుమార్ ఎగ్బోటే, పట్టణ అధ్యక్షుడు బండల వెంకట్రాములు, జిల్లా మహిళా అధ్యక్షురాలు కృష్ణవేణి, రాష్ట్ర ఉపాధ్యక్షురాలు బండల పద్మావతి, నాయకులు రామాంజనేయులు, కుమ్మరి శ్రీనివాసులు, రజక నర్సింహులు, త్యాగరాజు, బండల పాండు, రజక జయశ్రీ తదితరులు ఉన్నారు.



బాలబ్రహ్మేశ్వరస్వామి ఆలయంలో అభిషేక పూజలు నిర్వహిస్తున్న సుప్రీంకోర్టు జస్టిస్ ఎస్.వెంకటనారాయణభట్టి దంపతులు

ఆలయాలను దర్శించుకున్న ప్రముఖులు

- జోగులాంబ బాలబ్రహ్మేశ్వరాలయాల్లో సుప్రీంకోర్టు జస్టిస్ ప్రత్యేక పూజలు

6

నిరంతర నీటి కోసం..

- జనవరి చివరి వారం వరకు విడుదల చేయాలని రైతుల వేడుకోలు
- చేసిన కరిగెట ఎండిపోయే ప్రమాదం
- ఆరుతడి పంటలకే అంటున్న ప్రాజెక్టు అధికారులు

6



మూలమల్ల గ్రామంలో కరిగెట చేస్తున్న రైతు

మాజీ ప్రధాని మన్మోహన్‌సింగ్‌కు

ఘన నివాళి



నాగర్‌కర్నూల్‌లో మన్మోహన్‌సింగ్ చిత్ర పటానికి నివాళులు అర్పిస్తున్న సమగ్రశిక్షా అభియాన్ ఉద్యోగులు

నాగర్‌కర్నూల్ టౌన్, డిసెంబరు 27 (ఆంధ్రజ్యోతి): భారత మాజీ ప్రధానమంత్రి మన్‌మోహన్‌కు జిల్లా కేంద్రంలో పలు ప్రజా సంఘాలు, ఉద్యోగ సంఘాల ఆధ్వర్యంలో ఘనంగా నివాళులు అర్పించారు. పట్టణంలోని పాత కలెక్టరేట్ ఆవరణంలో సమగ్ర శిక్షా అభియాన్ ఉద్యోగులు దీక్ష శిబిరం వద్ద మన్మోహన్ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించి రెండు నిమిషాల మౌనం పాటించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్ఎస్ఏ ఉద్యోగుల జేఏసీ జిల్లా అధ్యక్షుడు మురళి మాట్లాడుతూ తమ న్యాయమైన డిమాండ్‌లు పరిష్కరించాలని కోరుతూ చేపట్టిన రిలే దీక్షలు శుక్రవారానికి 18 రోజుకు చేరుకుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎస్ఎస్ఏ ఉద్యోగుల సంఘం జిల్లా నాయకులు ప్రకాష్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

ఎస్సీ, ఎస్టీ అట్రాసిటి కేసుపై

డీఎస్పీ విచారణ

7

క్రీడల్లో సత్తా



మహబూబ్‌నగర్‌లోని ఇండోర్‌స్టేడియంలో జాతీయ స్థాయి నెట్‌బాల్ పోటీల్లో తలపడుతున్న బాలికల జట్లు(ఫైల్)

(మొదటి పేజీ తరువాయి)

సౌత్‌జోన్ ఫాస్ట్-5, జాతీయ మహిళ, పురుషుల నెట్‌బాల్ చాంపియన్‌షిప్ పోటీలు నిర్వహించారు. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక, కేరళ పుదుచ్చేరి జట్లు పాల్గొన్నాయి.

● మహబూబ్‌నగర్ జిల్లా బ్యాడ్మింటన్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జూలై మూడో తేదీ నుంచి ఆరో తేదీ తేదీ వరకు రాష్ట్రస్థాయి అండర్-19 షటిల్‌బ్యాడ్మింటన్ పోటీలను ఇండోర్ స్టేడియంలో నిర్వహించారు.



జాతీయ స్థాయి ఆర్చరీ పోటీలకు ఎంపికైన రమావత్ రవి

● జూలై 10, 11 తేదీల్లో జిల్లా ఇండోర్ స్టేడియంలో తెలంగాణ ట్రాన్స్‌కో, టీజీ డిస్కమ్ ఇంటర్ సర్కిల్ పురుషుల బ్యాడ్మింటన్ రాష్ట్ర స్థాయి పోటీలు జరిగాయి.

● ఆగస్టు 24 నుంచి 26వ తేదీ వరకు జిల్లా స్టేడియం మైదానంలో తెలంగాణ రాష్ట్ర అంతర్ జిల్లాల బాల బాలికల-అండర్-16 బాస్కెట్‌బాల్ చాంపియన్‌షిప్ పోటీలు నిర్వహించారు. పోటీలను రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు ఏపీ జితేందర్‌రెడ్డి ప్రారంభించారు.

● జిల్లా అటవీశాఖ ఆధ్వర్యంలో సెప్టెంబరు 25 నుంచి 27 వరకు స్టేడియం మైదానంలో రీజినల్ లెవెల్ ఫారెస్ట్ స్పోర్ట్స్ మీట్ నిర్వహించారు.

● జిల్లా ఖోఖో అసోసియేషన్ ఆధ్వర్యంలో స్టేడియం మైదానంలో అక్టోబరు 27 నుంచి 30వ తేదీ వరకు తెలంగాణ రాష్ట్ర అంతర్ జిల్లాల బాల, బాలికల ఖోఖో టోర్నీ నిర్వహించారు.

● దేవరకద్ర నియోజకవర్గం అడ్డాకుల మండలం రాచాల గ్రామంలో నవంబరు మూడు నుంచి ఐదో తేదీ వరకు స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో రాష్ట్రస్థాయి అండర్-17, 19 బాల, బాలికల కబడ్డీ టోర్నీ నిర్వహించారు. అండర్-17 విభాగంలో ఉమ్మడి జిల్లా బాలికల జట్టు, అండర్-19 విభాగంలో బాలుర జట్టు రాష్ట్ర స్థాయి విజేతగా నిలిచాయి.

● జిల్లా కేంద్రంలోని స్టేడియం మైదానంలో నవంబరు ఎనిమిదో తేదీ నుంచి 10 వరకు ఎస్‌జీఎఫ్-19 బాల, బాలికల బాస్కెట్‌బాల్ టోర్నీ నిర్వహించారు. మహబూబ్‌నగర్ బాలికల జట్టు రన్నర్ నిలిచింది.

● స్కూల్ గేమ్స్ ఫేడరేషన్ ఆధ్వర్యంలో జడ్చర్లలో నవంబరు 25 నుంచి 27వ తేదీ వరకు రాష్ట్ర స్థాయి అండర్-19 బాల, బాలికల ఫుట్‌బాల్ టోర్నీ నిర్వహించారు. టోర్నీలో ఉమ్మడి మహబూబ్‌నగర్ బాలుర జట్టు రన్నర్‌గా నిలిచింది.

ఆంధ్రజ్యోతి రౌండప్ 2024

● మహబూబ్‌నగర్ స్టేడియం మైదానంలో స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నవంబరు 28 నుంచి డిసెంబరు ఒకటో తేదీ వరకు రాష్ట్ర స్థాయి అండర్-17 బాల, బాలికల రగ్బీ టోర్నీ నిర్వహించారు. బాలికల విభాగంలో ఉమ్మడి జిల్లా జట్టు రాష్ట్ర స్థాయి విజేతగా నిలిచింది.

● మహబూబ్‌నగర్ ప్రధాన స్టేడియంలో ఈ నెల 27 నుంచి సీఎం కప్ రాష్ట్ర స్థాయి కబడ్డీ టోర్నీ ప్రారంభమైంది. 30వ తేదీ వరకు కొనసాగనుంది. 33 జిల్లాల నుంచి 850 మంది క్రీడాకారులు, 150 మంది అఫీషియల్స్ పోటీల్లో పాల్గొంటారు. 31వ తేదీ నుంచి రాష్ట్రస్థాయి నెట్‌బాల్ టోర్నీ ప్రారంభం కానుంది.



20 ఏళ్ల తరువాత రంజీ జట్టులో చోటు దక్కించుకున్న జిల్లా క్రీడాకారుడు గణేష్

నాగర్‌కర్నూల్ జిల్లాలో..

● నాగర్‌కర్నూల్ జిల్లా కల్వకుర్తి మండలం రఘుపతిపేటలో నవంబరు 27 నుంచి 29వ తేదీ వరకు స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో రాష్ట్ర స్థాయి అండర్-14, 17, 19 బాల, బాలికల మాల్కం పోటీలు నిర్వహించారు. ఉమ్మడి జిల్లా అండర్-17 బాలికల విభాగంలో జిల్లా జట్టు మొదటి స్థానంలో నిలిచింది.

● కల్వకుర్తి పట్టణంలో నాగర్‌కర్నూల్ జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో 10వ తెలంగాణ రాష్ట్రస్థాయి అండర్-16, 18, 20 బాల, బాలికల, మహిళ, పురుషుల రాష్ట్ర స్థాయి క్రాస్ కంట్రీ పోటీలు నిర్వహించారు పోటీలను రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు ఏపీ జితేందర్‌రెడ్డి, కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి ప్రారంభించారు.

నారాయణపేట జిల్లాలో...

● అక్టోబరు మూడు నుంచి ఐదో తేదీ వరకు ధన్వాడ మండల కేంద్రంలోని అప్పాజి మైదానంలో స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో ఎస్‌జీఎఫ్ అండర్-14, 17, 19 బాల, బాలికల రాష్ట్ర స్థాయి రెజ్లింగ్ పోటీలు నిర్వహించారు.

● డిసెంబరు 10 నుంచి 12వ తేదీ వరకు నారాయణపేట జిల్లా గుండుమాల్‌లో ఎస్‌జీఎఫ్ అండర్-19 బాల, బాలికల రాష్ట్రస్థాయి వాలీబాల్ టోర్నీ నిర్వహించారు. టోర్నీలో ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా బాల, బాలికల జట్లు విజేతగా నిలిచాయి.

● నారాయణపేట జిల్లా కోస్గి పట్టణం ఎస్‌జీఎఫ్ఐ అండర్-19 బాలుర 68వ జాతీయ స్థాయి వాలీబాల్ టోర్నీకి వేదికైంది. ఈ నెల 22 నుంచి 26వ తేదీ వరకు కోస్గి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పోటీలు నిర్వహించారు. 21 రాష్ట్రాల నుంచి 400 మంది క్రీడాకారులు పాల్గొన్నారు.

జోగుళాంబ గద్వాల జిల్లాలో...

● స్కూల్ గేమ్స్ ఫేడరేషన్ ఆధ్వర్యంలో గద్వాలలో అక్టోబరు 23 నుంచి 25వ తేదీ వరకు రాష్ట్ర స్థాయి అండర్-17 బాల, బాలికల త్రైక్వాండో పోటీలు నిర్వహించారు.

● జోగుళాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని మల్టీపర్పస్ ఇండోర్ స్టేడియంలో డిసెంబరు 15 నుంచి 18వ తేదీ వరకు ఎస్‌జీఎఫ్ అండర్-14 బాలుర రాష్ట్ర స్థాయి క్రికెట్ పోటీలు నిర్వహించారు. పోటీలను గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి ప్రారంభించారు. టోర్నీలో ఉమ్మడి మహబూబ్‌నగర్ జట్టు విజేతగా నిలిచింది.



మాజీ ప్రధాని డాక్టర్ మన్మోహన్ సింగ్ మృతికి సంతాపంగా మౌనం పాటిస్తున్న డీవైఎస్‌వో, క్రీడా సంఘాల నాయకులు

కబడ్డీ కబడ్డీ

(మొదటి పేజీ తరువాయి)

క్రీడాకారులను పరిచయం చేసుకున్నారు. టోర్నీకి 33 జిల్లాల నుంచి 850 మంది క్రీడాకారులు హాజరయ్యారు. కార్యక్రమంలో జిల్లా ఒలింపిక్ సంఘం ప్రధాన కార్యదర్శి కురుమూర్తి గౌడ్, వ్యాయమ ఉపాధ్యాయులు జగన్‌మోహన్ గౌడ్, విలియం, వేణుగోపాల్, బాల్‌రాజ్, నిరంజన్ యాదవ్, రిటైర్డ్ పీడీ చెన్నవీరయ్య, శ్రీనివాసులు, సీనియర్ అసిస్టెంట్ రవీందర్‌రెడ్డి, విజయ్‌కుమార్, నగేష్ పాల్గొన్నారు.

మహబూబ్‌నగర్ మహిళా జట్టు శుభారంభం

కబడ్డీ పోటీల్లో మహిళా విభాగంలో మహబూబ్‌నగర్ జట్టు శుభారంభం చేసింది. మహబూబ్‌నగర్ జట్టు ఆదిలబాద్‌పై 57-09 తేడాతో గెలిచింది. నల్గొండ నిజామాబాద్‌పై 70-18, రంగారెడ్డి సిద్దపేటపై 50-7, హైదరాబాద్ నారయణపేటపై 49-18, మహబూబాబాద్ ఖమ్మంపై 30-26, సంగారెడ్డి పెద్దపల్లిపై 50-10, నాగర్‌కర్నూల్ మెదక్‌పై 41-10, మెడ్చల్ జట్టు కామారెడ్డిపై 41-04 స్కోర్ తేడాతో గెలుపొందాయి.

పురుషుల విభాగంలో..

పురుషుల విభాగంలో నాగర్‌కర్నూల్, వనపర్తి, గద్వాల జట్లు శుభారంభం చేశాయి. నాగర్‌కర్నూల్ జట్టు జగిత్యాలపై 28-17, వనపర్తి జట్టు మహబూబ్‌నగర్‌పై 38-10, గద్వాల జట్టు నిర్మల్‌పై 44-15 స్కోర్ తేడాతో గెలుపొందాయి. రంగారెడ్డి జట్టు మెడ్చల్‌పై 45-32, కొత్తగూడెం సూర్యాపేటపై 23-16, నల్గొండ సిరిసిల్లపై 35-15, హైదరాబాద్ కామారెడ్డిపై 41-15, కరీంనగర్ వరంగల్‌పై 27-11, ములుగు మెదక్‌పై 48-26, నిజామాబాద్ భూపాలపల్లిపై 24-15 స్కోర్ తేడాతో గెలిచాయి.



తలపడుతున్న మహబూబ్‌నగర్, ఖమ్మం మహిళా జట్లు

తాగునీటి కోసం తంటాలు

నారాయణపేట సింగారం చౌరస్తాలో మిషన్ భగీరథ పైపులైన్ లీకేజీ

ఆరు రోజులుగా నిలిచిన నీటి సరఫరా

నేటి సాయంత్రం వరకు మరమ్మతులు పూర్తి

నారాయణపేట, డిసెంబరు 27 (ఆంధ్రజ్యోతి): నారాయణపేట మండలంలోని సింగారం చౌరస్తా వద్ద నీటి సరఫరా పైపులైన్ మరమ్మతులు చురుకుగా కొనసాగుతున్నాయి. మునిసిపల్ కమిషనర్ సునిత, ఇంజనీర్ మహేష్‌లు సిబ్బందితో తిష్ట వేసి అవిశ్రాంతంగా పనులు జరిగేలా చర్యలు తీసుకుంటున్నారు. శనివారం సాయంత్రానికి పనులు పూర్తి చేసి నీటి సరఫరా పునరుద్ధరణ జరిగేలా చూస్తామంటున్నారు. ఎక్స్‌కవేటర్‌తో తవ్వకాలు జరిపి లీకేజీ పైపులైన్ మరమ్మతులతో వెల్డింగ్ పనులు చేస్తున్నారు. ఇదివరకే ఈనెల 22న సాయంత్రం నుంచి 23 సాయంత్రం వరకు మరికల్ నుంచి నారాయణపేట దారిలో కొత్తతండా వద్ద మిషన్ భగీరథ పైపులైన్‌ను తొలగించేందుకు నీటి సరఫరాను నిలిపివేశారు. దీంతో నాటినుంచి నాలుగు రోజులుగా నీటి సరఫరాకు బ్రేక్ పడింది. తాజాగా మరో రెండు రోజులు నీటి సరఫరాకు అవరోధం ఏర్పడనుంది. తాగునీటి కోసం నారాయణపేట వాసులు తంటాలు పడుతూ మునిసిపాలిటీలోని 55 బోర్ల నీటిపై ఆధారపడుతున్నారు.



మరమ్మతు పనులు చేస్తున్న సిబ్బంది

రోజు విడిచి రోజు నీటి సరఫరా

నారాయణపేట మునిసిపాలిటీలో 24 వార్డులకు గాను 58 వేల జనాభా ఉంది. రోజు విడిచి రోజు మిషన్ భగీరథ నీరు 7.20(ఎంఎల్‌డీ) మెగా లీటర్ల నీరు ప్రజలకు అందిస్తున్నారు. దాంతో తాగునీటి కష్టాలు తప్పడం లేదు. మునిసిపల్ అధికారులకు ఫోన్లు చేసిన వారికి అత్యవసరంగా మునిసిపాలిటీలోని రెండు వాటర్ ట్యాంకుల ద్వారా నీటి సరఫరా చేస్తున్నారు. ఆరు రోజులుగా అందని మిషన్ భగీరథ నీరు ఏడవ రోజు శనివారం సాయంత్రం వరకు మునిసిపల్ ప్రజలకు అందించే అవకాశాలు ఉన్నాయని ఇంజనీర్ మహేష్ తెలిపారు.

కేజీబీవీని తనిఖీ చేసిన అధికారులు



విద్యార్థుల స్థాయిని పరిశీలిస్తున్న పర్యవేక్షణాధికారిణి శోభారాణి

కల్వకుర్తి, డిసెంబరు 27 (ఆంధ్రజ్యోతి) : కల్వకుర్తి పట్టణంలోని కేజీబీవీలను సమగ్ర శిక్షా అభియాన్ జిల్లా అధికారులు పరిశీలించారు. సమగ్ర శిక్షా అభియాన్ జిల్లా గణాంక అధికారి మధుసూదన్‌రెడ్డి, జిల్లా ప్రణాళిక అభివృద్ధి అధికారి, కేజీబీవీ పర్యవేక్షణాధికారి శోభారాణి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కేజీబీవీల్లోని రికార్డులను, పరిసరాలను పరిశీలించారు. విద్యార్థులకు అందుతున్న భోజనాల తీరును అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు నాణ్యమైన భోజనాలను, విద్యాబోధనను అందించాలని వారు సూచించారు.

మాజీ ప్రధాని మృతి దిగ్భ్రాంతిని కలిగించింది: ఎంపీ

మహబూబ్‌నగర్ కలెక్టరేట్, డిసెంబరు 27 (ఆంధ్రజ్యోతి): ప్రముఖ ఆర్థికవేత్త, మాజీ ప్రధానమంత్రి డాక్టర్ మన్మోహన్‌సింగ్ మరణ వార్త విని దిగ్భ్రాంతికి గురయ్యానని భారతీయ జనతా పార్టీ జాతీయ ఉపాధ్యక్షురాలు, మహబూబ్‌నగర్ పార్లమెంట్ సభ్యురాలు డీకే అరుణ తెలిపారు.

ఈ సందర్భంగా ఆమె ఒక ప్రకటనను విడుదల చేశారు. ఈ దేశం ఒక గొప్పనాయకుడిని కోల్పోయిందని తెలిపారు. ఆయన ఒక అధ్యాపకుడిగా, ఆర్థికవేత్తగా, రిజర్వ్‌బ్యాంక్ గవర్నర్‌గా, రాజ్యసభ సభ్యుడిగా, ప్రతిపక్ష నాయకుడిగా, ప్రధానమంత్రిగా దేశానికి చేసిన సేవలు మరువలేనివని తెలిపారు. మన్మోహన్ సింగ్ పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ఆకాంక్షిస్తూ, వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

వ్యవసాయ కార్మికులకు రూ.12 వేలు ఇవ్వాలి

- రౌండ్ టేబుల్ సమావేశంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పి.నరసింహ

నాగర్‌కర్నూల్ టౌన్, డిసెంబరు 27 (ఆంధ్రజ్యోతి) : భూమిలేని వ్యవసాయ కార్మికులను గ్రామ సభల ద్వారా ఎంపిక చేసి అందరికి ఏటా రూ.12 వేలు ఇవ్వాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పి.నరసింహ డిమాండ్ చేశారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని సీఐటీయూ కార్యాలయంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు ఆంజనేయులు ఆధ్వర్యంలో ప్రజా సంఘాల రౌండ్ టేబుల్ సమావేశం ఈ సందర్భంగా వ్యకాస జిల్లా ప్రధాన కార్యదర్శి పి.నరసింహ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల హామీలో వ్య వసాయ కూలీలకు ఏడాదికి రూ.12 వేలు ఇస్తామని హామీ ఇచ్చిందని పేర్కొన్నారు. లబ్ధిదారుల ఎంపిక ఏ ప్రాతిపదికన చేస్తారనే స్పష్టత లేక వ్యవసాయ కూలీలు ఆందోళన చెందుతున్నారన్నారు.

వ్యవసాయ కూలీలతో పాటు ఉపాధి హామీ జాబ్‌కార్డు ద్వారా 100 రోజుల పని చేసుకున్న వారిని ఆధార్‌కార్డు ద్వారా లబ్ధిదారులను ఎంపిక చేస్తారని ఊహాగానాలు వినిపిస్తున్నాయన్నారు. ప్రభుత్వం గ్రామసభలు ఏర్పాటు చేసి భూమి లేని వ్యవసాయ కూలీలను గుర్తించి రాజకీయాలు అతీతంగా ఇవ్వాలని డిమాండ్ చేశారు. సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్.శ్రీనివాస్, సహాయ కార్యదర్శి రామయ్య, కేవీపీఎస్ జిల్లా అధ్యక్షుడు అంతటి కాశన్న, రైతు సంఘం నాయకుడు శివ, వ్యకాస జిల్లా ఉపాధ్యక్షుడు బాలస్వామి, సహాయ కార్యదర్శి చింతల నాగరాజు, నందిపేట భాస్కర్, సురేందర్ పాల్గొన్నారు.

నిరంతర నీటి కోసం..

● జనవరి చివరి వారం వరకు విడుదల చేయాలని రైతుల వేడుకోలు


● చేసిన కరిగెట ఎండిపోయే పరిస్థితి..

● ఆరుతడి పంటలకే అంటున్న ప్రాజెక్టు అధికారులు

ఆత్మకూరు, డిసెంబరు 27 (ఆంధ్రజ్యోతి): ప్రియదర్శిని జూరాల ప్రాజెక్టు ఇటు సాగుకు అటు తాగునీటిని అందిస్తూ ఉమ్మడి పాలమూరు జిల్లాకే వరప్రదాయినిగా మారింది. ఎడమ కాలువ ఆయకట్టు పరిధిలో 20 వేల ఎకరాలకు యాసంగి సీజన్‌లో సాగునీటిని అందించాలని ప్రాజెక్టు అధికారులు సమావేశంలో తేల్చారు. ఈ నేపథ్యంలో మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి ప్రాజెక్టును పరిశీలించి సోమవారం ఎడమ కాలువ ఆయకట్టుకు నీటిని విడుదల చేశారు. దీంతో రైతులు హర్షం వ్యక్తం చేస్తూ యాసంగి పంటను సాగు చేసుకునేందుకు సిద్ధమై నాట్లు వేసుకునేందుకు కరిగెట్లు చేశారు. సోమవారం నుంచి శుక్రవారం ఉదయం వరకు నాలుగు రోజులుగా వారబందీ మాదిరిగా సాగునీటిని విడుదల చేస్తున్నారు. ప్రాజెక్టు అధికారుల ఆదేశాల మేరకు శుక్రవారం ఒక్కసారిగా నీటి విడుదల నిలిపివేయడంతో చేసిన కరిగెట ఎండిపోయే అవకాశం ఉందని రైతులు ఆందోళనకు గురవుతున్నారు. జనవరి చివరి మాసం వరకు నిరంతరం నీటి విడుదల చేస్తే ఎడమ కాలువ ఆయకట్టు పరిధిలో నాట్లు పూర్తి చేసుకుని అవకాశం ఉంది. ప్రాజెక్టు అధికారులు గుర్తించి నిరంతరం నీటి విడుదల చేయాలని ఆయా గ్రామాల రైతులు కోరుతున్నారు.

● **ఆరుతడి పంటలకే సాగునీరు**

ప్రాజెక్టు అధికారులు, ప్రజాప్రతినిధుల సమావేశంలో ఆరుతడి పంటలకే వారబందీ మాదిరిగా సాగునీటిని విడుదల చేయాలని ఆదేశాలు ఉండటంతో వారానికి నాలుగు రోజుల పాటు నీటిని విడుదల చేస్తున్నారు. మూలమల్ల, జూరాల, తూంపల్లి, ఆరేపల్లి, కత్తెపల్లి, మోట్లంపల్లి, గుంటుపల్లి గ్రామాల్లో ఇదివరకు నిరంతరాయంగా నీరు పారుతున్న కారణంగా వరి పంటనే ప్రధాన పంటగా సాగు చేస్తున్న ఈ పొలాల్లో వరి పంట మినహాయిస్తే ఇంతర పంటలకు అనుకూలించవు. ప్రాజెక్టు అధికారులు గుర్తించి జనవరి చివరి మాసం వరకు నిరంతరాయంగా నీటిని విడుదల చేస్తే రైతులకు పొదుపుగా వాడుకొని వరి నాట్లు పూర్తి చేసుకునే అవకాశం ఉంది. ప్రజాప్రతినిధులు గుర్తించి నిరంతరాయంగా నీటి విడుదల చేయాలని ప్రాజెక్టు అధికారులను ఆదేశించాలని ఆయా గ్రామాల రైతులు కోరుతున్నారు.



ఎడమ కాలువ ద్వారా సాగునీటిని నిలిపివేసిన దృశ్యం

● **ఆరుతడి పంటలకు సాగునీరు**

సమావేశంలో ఉన్నతాధికారుల ఆదేశాల మేరకే వారానికి నాలుగు రోజుల పాటు నీటి విడుదల చేసి మూడు రోజులు నిలిపివేయాలని ఆదేశాలు ఉన్నాయి. అదే మాదిరిగానే నీటి విడుదల చేస్తున్నాం. నిరంతరం నీటి విడుదల చేస్తే ప్రాజెక్టులో నీటి నిల్వ తగ్గిపోయి తాగునీటికి కూడా కష్టాలు ఏర్పడే అవకాశం ఉంది. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని సాగునీటిని పొదుపుగా వాడుకోవాలి.

- జగన్మోహన్, ప్రాజెక్టు ఈఈ

మిరప రైతు కన్నీటి వ్యథ

- ఎకరాకు పది క్వింటాళ్లు దాటని దిగుబడులు

- రూ.10 వేలకు పడిపోయిన క్వింటా ధర

- కూలిలు చెల్లించేందుకు తప్పని ఇబ్బందులు

అయిజటౌన్, డిసెంబరు 27 (ఆంధ్రజ్యోతి) : మిరప పంటను సాగుచేసుకున్న రైతు కన్నీటి వ్యథకు గురౌతున్నాడు. ఆరుగాలం కష్టించి పండించిన పంటకు గిట్టుబాటు ధరలు లేక అల్లాడుతున్నాడు. గత రెండేళ్లు మిరప పంటకు ఆశించిన దిగుబడులు రాగా.. ఈ ఏడాది కూడా రైతుకు అదే స్థాయిలో దిగుబడి వచ్చి మద్దతు ధర లభిస్తుందేమో అని రైతులు మిరప పంటను సాగుచేశారు.

లక్షల రూపాయలు పెట్టుబడులు పెట్టి తీరా అవి కూడా చేతికి రాక పోగా, కూలీలకు డబ్బులు చెల్లించేందుకు ఇబ్బందులు పడుతున్న రైతు కష్టం వర్ణనాతీతం.

గద్వాల జిల్లాలో ఇలా...

జోగుళాంబ గద్వాల జిల్లాలోని 12 మండలాల్లో ఈ ఏడాది 45,382 ఎకరాల్లో రైతులు మిరప పంటను సాగుచేశారు. సిన్‌జెంటా, సూపర్‌టెన్, డబ్బి బ్యాడిగ, తేజ రకాలకు చెందిన విత్తనాలను రైతులు ఎక్కువగా సాగుచేశారు. ఈ ఏడాది పెట్టుబడి ఖర్చులు పెరిగినప్పటికీ ఎకరా పంట దిగుబడి మాత్రం అమాంతంగా తగ్గింది. గత రెండేళ్లు ఎకరా 20 నుంచి 25 క్వింటాళ్ల వరకు పంట దిగుబడులు వచ్చినా ఈ ఏడాది మాత్రం 10 క్వింటాళ్లు దిగుబడి దాటడం లేదు. గతంలో ఎకరం పంటకు పెట్టుబడి ఖర్చులు రూ. 80 నుంచి రూ. లక్ష వరకు అయ్యేది. ఈ ఏడాది మాత్రం ఎకరానికి రూ, 1.30 లక్షల నుంచి రూ. 1.50 లక్షల వరకు అయ్యింది.

ఎకరాకు రూ.50 వేలు నష్టమే!

ఎకరా పంట దిగుబడి 10 క్వింటాళ్లు వచ్చినప్పటికీ ఇప్పుడున్న ధరల ప్రకారం క్వింటా రూ. 10 వేలు ధర పలికినా రైతుకు వచ్చే ఆదాయం లక్ష దాటడం లేదు. క్రిమిసంహారక, కాంప్లెక్స్ మందులకు, కూలీలకు, ఇతర వ్యవసాయ అవసరాలకు గానూ అన్నీ కలిపి రైతుకు పెట్టిన పెట్టుబడిలో ఇంకా యాభై వేల వరకు నష్టం వస్తుంది. దీనివల్ల ఈ ఏడాది మిరప పంటను సాగుచేసిన రైతు తీవ్ర నష్టాలను చవిచూస్తున్నాడు. ఏదో పంట దిగుబడి బాగుండి రెండు మూడు క్వింటాళ్లు ఎక్కువగా పండినా రైతుకు ఇంకా రూ.20 నుంచి 30 వేల పైగానే నష్టం మిగులుతుంది.



అయిజ మండలం బింగిదొడ్డి శివారులో రైతు కల్లంలో ఆరబోసిన మిరప

జిల్లాలో 45 వేల ఎకరాలపైనే సాగు

ఏ ఏడాది జిల్లా వ్యాప్తంగా 45,382 ఎకరాల్లో మిరప పంటను రైతులు సాగుచేశారు. దిగుబడులు తగ్గటం, ధరలు కూడా పెద్దగా లేకపోవటం వల్ల రైతులు ఇబ్బందులు పడుతున్నారు. గత సంవత్సరం మిరపనే ఇప్పటికే చాలా ప్రాంతాల్లో ఏసీ గోదాముల్లో ఉంది. దీంతో కొత్తగా ఈ మిరపను కొనుగోలు చేసి గోదాముల్లో నిల్వ ఉంచుకునేందుకు వాటి కొరత వ్యాపారులను వేధిస్తుంది.

- సక్రియా నాయక్, జిల్లా వ్యవసాయాధికారి, గద్వాల

ఎనిమిది ఎకరాలు సాగు చేశాం

కౌలుకు తీసుకుని మేం ఈ సంవత్సరం ఎనిమిది ఎకరాల్లో సిన్‌జెంటా రకానికి చెందిన మిరప సాగు చేశాం. ఎకరా కౌలు రూ. 25 వేలు చెల్లించాం. పెట్టుబడి ఖర్చులు మాత్రం ఎకరాకు రూ. 1. 35 లక్షలు అయ్యాయి. దిగుబడి మాత్రం పది క్వింటాళ్లు దాటడం లేదు. మార్కెట్లో అమ్ముకునేందుకు వెళితే క్వింటా ధర రూ.8 వేల నుంచి 10 వేలకు పెరగటం లేదు. ఈ ఏడాది మా పరిస్థితి చాలా ఇబ్బందిగా ఉంది.

- పద్మ, మహిళా రైతు, కుర్వపల్లి గ్రామం, గద్వాల

చర్యలు తప్పవు

- పౌరులు చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడొద్దు

- న్యాయ సేవాధికార సంస్థ ప్యానెల్ లాయర్ కృష్ణయ్య

వనపర్తి రూరల్, డిసెంబరు 27 (ఆంధ్రజ్యోతి): ఎవరైనా పౌరులు చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే చర్యలు తప్పవని న్యాయ సేవాధికార సంస్థ ప్యానెల్ లాయర్ కృష్ణయ్య అన్నారు. శుక్రవారం వనపర్తి పట్టణ కేంద్రంలోని మండల జూనియర్ కళాశాలలో న్యాయ విజ్ఞాన సదస్సు అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... మైనర్లు ఎట్టి పరిస్థితుల్లో వాహనాలు నడపరాదని అన్నారు.

అంతేకాకుండా బాల్య వివాహాలు చేయరాదని, ఒకవేళ బాల్య వివాహాలు చేసినా వారికి, సహకరించిన వారిపై కేసులతో పాటు చర్యలు ఉంటాయని అన్నారు. పిల్లలతో పనులు చేయించరాదని ఒకవేళ పనులు చేయిస్తే యజమానులపై కేసులు నమోదు చేస్తామని అన్నారు. తెలిసీ తెలియని వయసులో చట్టాన్ని అతిక్రమించొద్దని, అలా చేస్తే అనేక అనర్థాలకు దారి తీస్తాయని అన్నారు. మెరుగైన సమాజంలో యువత పాత్ర ఎంతో ఉందని ప్రతీ ఒక్కరు మెరుగైన సమాజానికి ఉపయోగపడేలా ప్రవర్తించాలని అన్నారు. సఖి కేంద్ర నిర్వాహకురాలు కవిత, కళాశాల ప్రధానోపాధ్యాయులు భాగ్యలక్ష్మి లు సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ఆలయాలను దర్శించుకున్న ప్రముఖులు



సాక్షి గణపతిని దర్శించుకుంటున్న ఆకాశ్

అలంపూరు చౌరస్తా, డిసెంబరు 27 (ఆంధ్రజ్యోతి): జోగుళాంబ బాలబ్రహ్మేశ్వరాలయాలను శుక్రవారం సుప్రీంకోర్టు జస్టిస్ ఎస్.వెంకటనారాయణభట్టి కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు, అధికారులు పూర్ణకుంభ స్వాగతం పలికారు. వారు మొదట స్వామి సన్నిధిలో రుద్రాభిషేకాలు నిర్వహించారు. అనంతరం అమ్మవారి సన్నిధిలో కుంకుమార్చన పూజలు చేశారు. అనంతరం ఆలయ అర్చకులు తీర్థప్రసాదాలు అందజేసి, వేద ఆశీర్వచనం ఇచ్చి అమ్మవారి జ్ఞాపికను అందజేశారు.

వీరితో పాటు అలంపూ రు జూనియర్ సివిల్ న్యాయాధికారి మిథున్‌తేజ, ఆలయ ఈవో పురేందర్‌కుమార్, చైర్మన్ నాగేశ్వరరెడ్డి, డీఎస్పీ సత్యనారాయణ, సీఐ రవిబాబు, ఎస్సై వెంకటస్వామి, ఇటిక్యాల ఎస్సై వెంకటేష్, పాలకమండలి సభ్యులు విశ్వనాథ్‌రెడ్డి, జగదీశ్వరగౌడు గోపాల్ ఉన్నారు.

జోగుళాంబ సన్నిధిలో పూరి ఆకాశ్

టాలీవుడ్ ప్రముఖ దర్శకుడు పూరి జగన్నాథ్ కుమారుడు, హీరో పూరి ఆకాశ్ శుక్రవారం జోగుళాంబ గద్వాల జిల్లాలోని అలంపూర్ క్షేత్రాన్ని దర్శిం చుకున్నారు. తన మిత్రులతో కలిసి జోగుళాంబ, బాలబ్రహ్మేంద్ర స్వామి వార్లకు ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం సాక్షి గణపతిని దర్శించుకున్నారు.







ప్రధాని మన్మోహన్‌సింగ్ జిల్లా పర్యటన సందర్భంగా మంజూరు చేసిన నిధులతో ధర్మాపూర్‌లో నిర్మించిన గ్రామపంచాయతీ, వసతి గృహం భవనాలు, శిలాఫలకంపై ఉన్న మాజీ ప్రధాని పేరు

మన్మోహన్‌సింగ్ రాకతో..
దశ మారిన ధర్మాపూర్

» 2004 జూలై ఒకటిన గ్రామానికి వచ్చిన నాటి ప్రధాని » ఆత్మహత్య చేసుకున్న రైతుల కుటుంబాలతో మాటామంతి
» గ్రామాభివృద్ధికి దాదాపు రూ. 70 లక్షలు మంజూరు » గ్రామ పంచాయతీ, బాలికల హాస్టల్ భవనాలు, సీసీ రోడ్ల నిర్మాణం
» 2006లో కొత్తకోటలో పర్యటన » జాతీయ రహదారి పనులకు శంకుస్థాపన



మన్మోహన్ సింగ్‌తో అప్పటి సీఎం వైఎస్ రాజశేఖర్‌రెడ్డి, జిల్లా ఎమ్మెల్యేలు జూపల్లి కృష్ణారావు, పులివీరన్న, వంశీకృష్ణ, ఎద్మకిష్టారెడ్డి, నాటి కేంద్రమంత్రి కేసీఆర్ (ఫైల్)

మహబూబ్‌నగర్, డిసెంబరు 27 (ఆంధ్రజ్యోతి) : ఆర్థిక సంస్కరణలకు ఆద్యుడు, ప్రధాని మన్మోహన్ సింగ్ రాకతో పాలమూరు జిల్లాలోని ధర్మాపూర్ గ్రామం దశ మారిపోయింది. ఆయన ప్రధానమంత్రిగా బాధ్యతలు చేపట్టిన నెలన్నర రోజులకే పాలమూరు పర్యటనకు వచ్చారు. రెండు దశాబ్దాల క్రితం ఓ గ్రామానికి రూ.40 నుంచి రూ. 50 వేల నిధులు ఇచ్చారంటే అదే గొప్ప విషయంగా ఉండేది. అలాంటిది ప్రధానమంత్రి మన్మోహన్ సింగ్ మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రం సమీపంలోని ధర్మాపూర్‌లో పర్యటించిన సందర్భంగా గ్రామాభివృద్ధి కోసం దాదాపు రూ.70 లక్షల నిధులు మంజూరు చేశారు. దీంతో గ్రామం అభివృద్ధి దిశగా ముందుకు సాగింది.

గుర్తు చేసుకున్న ధర్మాపూర్ ప్రజలు

మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ గురువారం రాత్రి తుదిశ్వాస విడిచారు. ఈ సందర్భంగా ధర్మాపూర్ గ్రామంలో ఆయన పర్యటన విశేషాలను స్థానికులు గుర్తు చేసుకున్నారు. ఆయన రాకతోనే ఊరు దశ, దిశ మారిందని యాది చేసుకున్నారు. 2004లో కేంద్రంలో, రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వాలు ఏర్పాటయ్యాయి. కేంద్రంలో మన్మోహన్‌సింగ్ ప్రధాన మంత్రిగా, రాష్ట్రంలో వైఎస్ రాజశేఖర్‌రెడ్డి ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టారు. 2004 జూలై ఒకటిన ప్రధానమంత్రి దేశంలోని అత్యంత వెనకబడిన జిల్లాల్లో పర్యటించారు. ఇందులో భాగంగానే ఉమ్మడి రాష్ట్రంగా ఉన్న ఆంధ్రప్రదేశ్‌లోని అత్యంత వెనకబడిన జిల్లా అయిన పాలమూరుకు వచ్చారు. మహబూబ్‌నగర్ జిల్లా ధర్మాపూర్ గ్రామంలో పర్యటించారు. ఆత్మహత్య చేసుకున్న రైతు కుటుంబాలను పరామర్శించారు. మొత్తం 13 రైతు కుటుంబాలకు రూ. 1.50 లక్షల చొప్పున రూ.19.50 లక్షల విలువైన చెక్కులను పంపిణీ చేశారు. అనంతరం గ్రామంలో నిర్వహించిన బహిరంగ సభలో మాట్లాడారు. ప్రధాని పర్యటన అనంతరం గ్రామంలో అభివృద్ధి పనులు శరవేగంగా కొనసాగాయి. ఆధునిక గ్రామ పంచాయతీ భవనం, వాటర్‌ట్యాంక్, బీసీ వసతి గృహ నిర్మాణంతో పాటు, పలు కాలనీల్లో సీసీ రోడ్లు వేశారు. ప్రస్తుతం గ్రామంలో ఉన్న సీసీ రోడ్లలో మూడో వంతు అప్పుడు వేసినవే ఉన్నాయి. అదే సమయంలో నాటి రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం మూడు విడతల్లో ఆదర్శ గ్రామాలను ఎంపిక చేయగా, ధర్మాపూర్ మొదటి విడతలోనే ఆదర్శ గ్రామంగా ఎంపికయ్యింది. దీంతో గ్రామాభివృద్ధికి ప్రభుత్వం అధిక నిధులను కేటాయించింది. 2004 ఎన్నికలప్పుడు రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీకి టీఆర్ఎస్ మిత్రపక్షంగా ఉంది. అప్పుడు ఎంపీగా గెలిచిన కేసీఆర్ మన్మోహన్ సింగ్ కేబినెట్‌లో కార్మిక శాఖ మంత్రిగా పనిచేశారు. ఆయన కూడా ప్రధాని ధర్మాపూర్ పర్యటనకు హాజరయ్యారు.

నాడు ప్రొటోకాల్‌లో ఉన్న వారిలో..

దివంగత మాజీ ప్రధానమంత్రి మన్మోహన్ సింగ్ ధర్మాపూర్ పర్యటన సందర్భంగా నాడు ప్రొటోకాల్‌లో కీలకంగా ఉన్న ముఖ్య నాయకులు ఇప్పుడు లేరు. అప్పుడు గ్రామ సర్పంచ్‌గా ఉన్న షైబూయాదవ్, ఎమ్మెల్యే పులివీరన్న, ఎంపీ విఠల్ రావు, ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డిలు దివంగతులయ్యారు. ఈ విషయాన్ని కూడా గ్రామస్థులు యాది చేసుకుంటున్నారు.

జాతీయ రహదారి పనులకు
శంకుస్థాపన

కొత్తకోట (ఆంధ్రజ్యోతి) : హైదారాబాద్ టు బెంగళూరు 44వ జాతీయ రహదారి రోడ్డు విస్తరణ అంటేనే ఈ ప్రాంత వాసులకు మాజీ ప్రధాన మంత్రి, దివంగత మన్మోహన్ సింగ్ గుర్తుకు వస్తారు. 2006, అక్టోబరు 26న ఆయన అప్పటి ముఖ్యమంత్రి దివంగత రాజశేఖర్‌రెడ్డి, దివంగత జైపాల్‌రెడ్డిలతో కలిసి కొత్తకోటకు వచ్చారు. నాలుగు లేన్ల రోడ్డు పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం పోలీస్ స్టేషన్ సమీపంలో కాంగ్రెస్ పార్టీ నిర్వహించిన బహిరంగ సభలో ప్రసంగించారు. గురువారం రాత్రి ఆయన మృతి చెందడంతో గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేశారు.

స్పోర్ట్స్ బాక్స్

క్రీడాకారులకు బంగారు భవిష్యత్తు

» కబడ్డీ అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి కురుమూర్తి
» రాష్ట్రస్థాయి పోటీలకు తరలిన జిల్లా బాలుర జట్టు



కబడ్డీ జట్టుతో అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి కురుమూర్తి గౌడ్, ప్రతినిధులు బాలరాజు, దామోదర్‌రెడ్డి, గణేశ్, శివాని

మహబూబ్‌నగర్ స్పోర్ట్స్, డిసెంబరు 27 (ఆంధ్రజ్యోతి) : క్రీడాకారులకు బంగారు భవిష్యత్తు ఉంటుందని కబడ్డీ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కురుమూర్తిగౌడ్ అన్నారు. రాష్ట్ర స్థాయి కబడ్డీ టోర్నీలో జిల్లా జట్టు విజేతగా నిలువాలని ఆకాంక్షించారు. జనగామలో శనివారం నుంచి 30వ తేదీ వరకు నిర్వహించనున్న రాష్ట్ర స్థాయి జూనియర్ కబడ్డీ టోర్నీలో పాల్గొనేందుకు జిల్లా బాలుర జట్టు శుక్రవారం తరలివెళ్లింది. ఈ సందర్భంగా మహబూబ్‌నగర్ స్టేడియంలో ఏర్పాటు చేసిన సమావేశంలో క్రీడాకారులను ఆయన అభినందించారు. అనంతరం మాట్లాడుతూ చదువుతో పాటు క్రీడలపై శ్రద్ధ వహించాలని సూచించారు. జిల్లాలో ప్రతిభావంతులైన క్రీడాకారులకు కొదవ లేదని, ఎంతో మంది రాష్ట్ర, జాతీయ స్థాయి రాణిస్తున్నారని గుర్తు చేశారు. కార్యక్రమంలో కబడ్డీ అసోసియేషన్ జిల్లా ప్రతినిధులు బాల్‌రాజ్, దామోదర్‌రెడ్డి, గణేష్, శివాని పాల్గొన్నారు.

తుక్కుగూడకు తరలిన సైక్లింగ్ క్రీడాకారులు



సైక్లింగ్ క్రీడాకారులతో అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి గోపాలం, డీవైఎస్‌వో వెంకటేశ్‌శెట్టి, సీనియర్ క్రీడాకారులు

మక్తల్, డిసెంబరు 27 (ఆంధ్రజ్యోతి) : రంగారెడ్డి జిల్లా, మహేశ్వరం పరిధిలోని తుక్కుగూడలో ఈ నెల 27 నుంచి 29 వరకు నిర్వహించనున్న సైక్లింగ్ పోటీల్లో పాల్గొనేందుకు జిల్లా క్రీడాకారులు తరలివెళ్లారు. సైక్లింగ్ అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి గోపాలం, యువజన, క్రీడల శాఖ జిల్లా అధికారి వెంకటేశ్‌శెట్టి ఆధ్వర్యంలో క్రీడాకారులు శుక్రవారం బయలుదేరారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఈ నెల 20న నారాయణపేట జిల్లా సైక్లింగ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన సీఎం కప్ రోడ్ స్పీడ్ సైక్లింగ్ పోటీల్లో 350 మంది బాల బాలికలు పాల్గొన్నట్లు తెలిపారు. వారిలో అసమాన ప్రతిభ కనబర్చిన 12 మంది బాలికలు, 12 మంది బాలురను రాష్ట్ర స్థాయికి ఎంపిక చేసినట్లు చెప్పారు. ఫిజికల్ డైరెక్టర్లు విష్ణువర్ధన్, ఈశ్వర్, నరేశ్‌ఖ, శీలత కోచ్‌లుగా వ్యవహరించనున్నారని తెలిపారు.

హామీలు అమలు చేయాలి

- సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు మండ్ల రాజు



సమావేశంలో మాట్లాడుతున్న మండ్ల రాజు, పాల్గొన్న నాయకులు

వనపర్తి రూరల్, డిసెంబరు 27 (ఆంధ్రజ్యోతి) : గ్రామ పంచాయతీ కార్మికులకు ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేయాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు మండ్ల రాజు డిమాండ్ చేశారు. వనపర్తి జిల్లా కేంద్రంలోని మర్రికుంట పాల కేంద్రం నుంచి పాల కేంద్రం వరకు గ్రామ పంచాయతీ కార్మికులు ర్యాలీ నిర్వహించారు. అనంతరం నిర్వహించిన సభలో ఆయన మాట్లాడారు. గ్రామ పంచాయతీ వేతనాలకు ప్రభుత్వం ప్రత్యేక బడ్జెట్ కేటాయించాలని, గ్రీన్ చాలన్ ద్వారా వేతనాలు చెల్లించాలని కోరారు. జీవో నెంబర్ 60 ప్రకారం కేటగిరీల వారీగా వేతనాలు చెల్లించాలన్నారు. అర్హులైన వారికి పదోన్నతులు కల్పించాలని, రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఐదు లక్షలు చెల్లించాలని డిమాండ్ చేశారు. సమస్యలపై ప్రభుత్వం స్పందించకుంటే నిరవధిక సమ్మెకు వెనకాడబోమని హెచ్చరించారు. కార్యక్రమంలో గ్రామ పంచాయతీ ఉద్యోగ జేఏసీ జిల్లా నాయకులు బొబ్బిలి నిక్సన్, ఏదుట్ల పురుమయ్య, సుబ్బయ్య, కరీం, హనీఫ్, శ్రీను, దాసు, ఎల్లయ్య, పుష్ప, మధు, గోవిందమ్మ, నరేశ్ పాల్గొన్నారు.

30న వనపర్తిలో ఉద్యోగ మేళా

వనపర్తి రాజీవ్ చౌరస్తా, డిసెంబరు 27 (ఆంధ్రజ్యోతి) : వనపర్తి జిల్లా కేంద్రంలో ఈనెల 30న ఉద్యోగ మేళా నిర్వహించనున్నట్లు జిల్లా ఎంప్లాయ్‌మెంట్ అధికారి మహమ్మద్ జానీపాషా శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. 460 ఉద్యోగాల భర్తీ కోసం ఐదు కంపెనీలు హాజరు కానున్నట్లు ఆయన పేర్కొన్నారు. పదవ తరగతి, ఇంటర్మీడియట్ పాసై, ఐటీఐ ఎలక్ట్రికల్, డిప్లొమా, డిగ్రీ, ఎంబీఏ చదివిన వారితో పాటు డీబీఎం, ఫార్మసీ చదివి పీసీఐ సర్టిఫికెట్ ఉన్న వారు మేళాకు హాజరు కావాలని సూచించారు. ఆసక్తి ఉన్న వారు 30న ఉదయం 10:30 గంటలకు పట్టణంలోని సాయినగర్ కాలనీలోని పీఎం కేకే సెంటర్‌కు రావాలని సూచించారు. పూర్తి వివరాల కోసం కార్యాలయంలో సంప్రదించాలని పేర్కొన్నారు.

ఏటా బాలోత్సవం నిర్వహించాలి

» మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి



బాలోత్సవం ప్రారంభ సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే, హాజరైన ప్రతినిధులు

మహబూబ్‌నగర్ విద్యావిభాగం డిసెంబరు 27 (ఆంధ్రజ్యోతి) : బాలోత్సవాన్ని ప్రతీ సంవత్సరం నిర్వహించాలని మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. ఇలాంటి కార్యక్రమాల ద్వారా విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మకత వెలుగులోకి వస్తుందన్నారు. మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని బృందావన్ గార్డెన్‌లో శుక్రవారం నిర్వహించిన బాలో త్సవం కార్యక్రమానికి ఆయనతో పాటు, మునిసిపల్ చైర్మన్ ఆనంద్ గౌడ్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ బాలోత్సవం ద్వారా విద్యార్థులో కళా నైపుణ్యం పెరుగుతుందన్నారు. అంతకు ముందు మాజీ ప్రధాని మన్మోహన్‌సింగ్ మృతికి సంతాపం ప్రకటించారు. అనంతరం బాల బాలికలు ప్రదర్శించిన నృత్య రూపకాలు, ప్రదర్శనలు అందరినీ ఆకట్టుకున్నాయి. వాటితో పాటు ఎగ్జిబిషన్, బేబీ షో తదితర 48 రకాల ఈవెంట్లు నిర్వహించారు. కార్యక్రమంలో పిల్లలమర్రి బాలోత్సవం అధ్యక్ష, కార్యదర్శులు బెక్కం జనార్దన్, డాక్టర్ ప్రతిభ, నాయకులు వీరాంజనేయులు, పీసీసీ ప్రధాన కార్యదర్శి వినోద్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసుపై విచారణ

వంగూరు, డిసెంబరు 27 (ఆంధ్రజ్యోతి) : నాగర్‌కర్నూల్ జిల్లా వంగూరు మండలంలోని తిప్పారెడ్డిపల్లి గ్రామంలో ఎస్సీ ఎస్టీ కేసుపై డీఎస్పీ వెంకటేశ్వర్లు విచారణ నిర్వహించారు. దీనికి సంబంధించి ఎస్ఐ మహేందర్ తెలిపిన వివరాలిలా ఉన్నాయి. గ్రామానికి పిట్టల నారయ్య రాములు తమ పొలాన్ని గాజర గ్రామానికి చెందిన ఈరటి కృష్ణయ్యకు కౌలుకు ఇచ్చారు. ఆ పొలం పక్కనే ఉన్న పొలాన్ని తిప్పారెడ్డిపల్లి గ్రామానికి చెందిన శివశంకర్ ట్రాక్టర్‌తో దున్నేందుకు రావడంతో ఈరటి కృష్ణయ్య అడ్డుకున్నారు. మన ఊరివాళ్లకు కౌలుకు ఇవ్వకుండా పక్క ఊరి వాళ్లకు ఎందుకు ఇచ్చారంటూ శివ శంకర్ వాగ్వాదానికి దిగాడు. విషయం తెలుసుకున్న ఈరటి కృష్ణయ్య, అతడి కుమారులు గణేష్, తిర్పతయ్యలతో కలసి ఈ నెల 15 న గ్రామానికి చేరుకొని, శివశంకర్‌పై దాడి చేయడంతో తలకు గాయాలయ్యాయి. సంఘటనపై బాధితుడు పోలీసులకు ఫిర్యాదు చేయగా, ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేశారు. ఈ కేసుపై విచారణ నిర్వహించిన డీఎస్పీ, సాక్ష్యాధారాల ఆధారంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు.



గ్రామంలో విచారణ నిర్వహిస్తున్న డీఎస్పీ వెంకటేశ్వర్లు



నిమ్స్‌లో మందా జగన్నాథ్‌ను పరామర్శిస్తున్న మంత్రి పొన్నం ప్రభాకర్

మందా జగన్నాథ్‌ను పరామర్శించిన మంత్రి

ఎర్రవల్లి, డిసెంబరు 27 (ఆంధ్రజ్యోతి) : హైదరాబాద్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న మాజీ ఎంపీ మందా జగన్నాథ్‌ను శుక్రవారం బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ పరామర్శించారు. అలాగే శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి, అలంపూర్ ఎమ్మెల్యే విజయుడు, ఏపీ మాజీ మంత్రి కొత్తపల్లి సుబ్బారాయుడు, మాజీ మంత్రి లక్ష్మారెడ్డి కూడా ఆయనను పరామర్శించారు. కుమారుడు మందా శ్రీనాథ్, వైద్యులతో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు.

క్రైం కార్నర్

అనుమానాస్పద స్థితిలో యువకుడి మృతి



రఘువీర్ (ఫైల్)

గండీడ్, డిసెంబరు 27 (ఆంధ్రజ్యోతి) : మహబూబ్‌నగర్ జిల్లా, గండీడు మండలంలోని పంచలింగాల తండాలో ఓ యువకుడు అనుమానాస్పద స్థితిలో మృతి చెందాడు. ఎస్ఐ శేఖర్‌రెడ్డి తెలిపిన వివరాలిలా ఉన్నాయి. తండాకు చెందిన లావుడియ రఘువీర్ (26) తండాలో ఒంటరిగా నివసిస్తున్నాడు. అతడి తల్లిదండ్రులు జీవనోపాధి కోసం కోసం మహారాష్ట్రకు వెళ్లారు. శుక్రవారం ఉదయం ప్రహరీలోని స్నానాల గది వద్ద మృతి చెంది కనిపించాడు. అతడి ఎడమ చేతిలో సెల్‌ఫోన్ ఉంది. స్థానికులు గమనించి పోలీసులకు సమాచారం అందించారు. డీఎస్పీ వెంకటేశ్వర్లు, క్లూస్ టీం సీఐ రాజేంద్ర వెంటనే సంఘటనా స్థలానికి చేరుకొని మృతదేహాన్ని పరిశీలించి, వివరాలను సేకరించారు. రఘువీర్ చిన్నాన్న పాండు పిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని, దర్యాప్తు చేపట్టినట్లు ఎస్ఐ తెలిపారు.

చికిత్స పొందుతూ మహిళ మృతి

తాడూరు, డిసెంబరు 27 (ఆంధ్రజ్యోతి) : ద్విచక్ర వాహనంపై వెళ్తూ కిందపడి తీవ్రంగా గాయపడిన ఓ మహిళ చికిత్స పొందుతూ మృతి చెందింది. నాగర్‌కర్నూల్ జిల్లా తూడారు మండలం, సిరసవాడ గ్రామానికి చెందిన జంగమ్మ (35) బుధవారం రాత్రి భర్త వెంకట నారాయణతో కలిసి ద్విచక్రవాహనంపై వెళ్తుండగా అదుపుతప్పి కిందపడ్డారు. ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన ఆమెను నాగర్‌కర్నూల్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పరిస్థితి విషమించడంతో గురువారం హైదరాబాద్‌లోని నిమ్స్‌కు తీసుకెళ్లారు. అక్కడ చికిత్స పొందుతూ శుక్రవారం తెల్లవారుజామున మృతి చెందింది. ఆమెకు భర్తతో పాటు, ఒక కుమారుడు, కుమార్తె ఉన్నారు.

బకాయిలు బండెడు

» పేరుకుపోయిన ప్రభుత్వ శాఖల విద్యుత్ బిల్లులు » మహబూబ్‌నగర్ జిల్లాలో రూ.152.81 కోట్లు పెండింగ్
» గ్రామ పంచాయతీలో రూ.4.37 కోట్లు » మునిసిపాలిటీల్లో రూ.2.20 కోట్లు



మహబూబ్‌నగర్ పట్టణంలోని 132/33-11 కేవీ విద్యుత్ ఉపకేంద్రం

పాలమూరు, డిసెంబరు 27 (ఆంధ్రజ్యోతి) : కరెంటు బిల్లులు చెల్లించకపోతే విద్యుత్ శాఖ సిబ్బంది కనెక్షన్ కట్ చేస్తారు. మళ్లీ కనెక్షన్ ఇవ్వాలంటే బిల్లుతో పాటు, అపరాధ రుసుం కూడా చెల్లించాల్సి ఉంటుంది. అంత ఇబ్బంది పడటం ఎందుకొని సాధారణ, పేద, మధ్య తరగతి ప్రజల్లో ఎక్కువ మంది ఏ నెలకు ఆ నెల బిల్లులు చెల్లిస్తుంటారు. మిగిలిన పెండింగ్ బిల్లుల వసూలు కోసం విద్యుత్ శాఖ అధికారులు ఇటీవల ప్రత్యేక డ్రైవ్ కూడా నిర్వహించారు. డీఈ స్థాయి అధికారి పర్యవేక్షణలో బిల్లులు వసూలు చేశారు. కానీ ప్రభుత్వ శాఖలకు సంబంధించి కోట్ల రూపాయల బిల్లులు పెండింగ్‌లో ఉన్నా విద్యుత్ శాఖ అధికారులు పట్టించుకోకపోవడంపై ప్రజల నుంచి విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. ఈ ఏడాది నవంబరు వరకు మహబూబ్‌నగర్ జిల్లాలోని ప్రభుత్వ కార్యాలయాలకు సంబంధించి రూ.152.81 కోట్ల బకాయిలున్నాయి. దీంతో పాటు గ్రామ పంచాయతీల నుంచి నాలుగు కోట్లు, మునిసిపాలిటీల నుంచి రెండు కోట్ల రూపాయల విద్యుత్ బిల్లులు వసూలు కావలసి ఉన్నది. ఇప్పటికే జిల్లాలో గృహజ్యోతి పథకం కింద 1,27,902 మంది లబ్ధిదారులు 2,39,399 విద్యుత్ కనెక్షన్లకు రూ. 23,61,98,594 రాయితీ పొందారు. రేషన్ కార్డు వివరాలు జత చేయని మరికొందరికి పథకం వర్తించలేదు.

కనెక్షన్లలో తొమ్మిది విభాగాలు

తెలంగాణ సదరన్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ లిమిటెడ్ (టీజీ ఎస్‌పీడీసీఎల్) విద్యుత్ వినియోగదారులను తొమ్మిది విభాగాలుగా గుర్తించింది. అందులో గృహవినియోగం, వ్యాపార సముదాయాలు, పరిశ్రమలు, చేతివృత్తులు, వ్యవసాయం, ప్రభుత్వ సంస్థలు, పాఠశాలలు, ప్రార్థనా మందిరాలు, గ్రామ పంచాయతీ వీధి దీపాలు, తాత్కాలిక ఎగ్జిబిషన్లు, ఇతర తాత్కాలిక కనెక్షన్లు, ఈవీ చార్జింగ్ స్టేషన్లు ఉన్నాయి.

లో టెన్షన్ పవర్ (ఎల్‌టీ) బకాయిలు

లో టెన్షన్ పవర్ (ఎల్‌టీ) కింద బోర్లు, బావులకు సంబంధించి మహబూబ్‌నగర్ జిల్లాలోని మూడు మునిసిపాలిటీలు మహబూబ్‌నగర్, జడ్చర్ల, భూత్పూర్‌లలో 1,628 కనెక్షన్లు, 427 గ్రామ పంచాయతీల్లో 2,814 కనెక్షన్లు ఉన్నాయి. మూడు మునిసిపాలిటీల్లో రూ.4.16 కోట్ల బకాయిలున్నాయి. అందులో ఇప్పటి వరకు రూ. 1.95 కోట్లు వసూలయ్యాయి. ఇంకా రూ. 2.20 కోట్లు వసూలు కావలసి ఉన్నది. 427 గ్రామ పంచాయతీల్లో 2023 ఏప్రిల్ నుంచి 2024 నవంబరు వరకు రూ.5.54 కోట్లకు గాను రూ. 1.17 కోట్లు వసూలయ్యాయి. ఇంకా రూ.4.37 కోట్లు వసూలు కావలసి ఉన్నది. మొత్తం రూ. 6.57 లక్షలు వసూలు కావలసి ఉన్నది.

ప్రభుత్వ శాఖల బకాయిలు

శాఖ	రూ.
మిషన్‌భగీరథ	74,99,21,918.4
మునిసిపాలిటీలు	71,32,84,322.3
ఆసుపత్రులు	3,11,95,525.64
ఎదిర మెడికల్ కళాశాల	2,57,95,989.11
ఐటీపార్కు	23,20,937
కలెక్టరేట్ సముదాయం	56,29,499.01
మొత్తం	152,81,48,191

హై టెన్షన్ పవర్ (హెచ్‌టీ) బకాయిలు

మహబూబ్‌నగర్ జిల్లా పరిధిలో మహబూబ్‌నగర్ రూరల్‌లో 12, పట్టణంలో మూడు, రాజాపూర్‌లో ఒకటి, జడ్చర్లలో ఐదు, దేవరకద్రలో రెండు హై టెన్షన్ పవర్ (హెచ్‌టీ) కనెక్షన్లు ఉన్నాయి. వాటి పరిధిలోని ప్రభుత్వ శాఖలకు సంబంధించి ఈ సంవత్సరం నవంబరు 12వ తేదీ వరకు మొత్తం రూ. 152.81 కోట్ల బిల్లులు పెండింగ్‌లో ఉన్నట్లు విద్యుత్‌శాఖ అధికారులు తెలిపారు.

ఇంటర్వ్యూ..

ఇందిరమ్మ ఇళ్ల సర్వేను సద్వినియోగం చేసుకోవాలి

- ఎంపీడీవో వెంకట్రాములు



కల్వకుర్తి, డిసెంబరు 27 (ఆంధ్రజ్యోతి) : ఇందిరమ్మ ఇళ్ల సర్వేను దరఖాస్తుదారులు సద్వినియోగం చేసు కోవాలని కల్వకుర్తి ఎంపీడీవో ఎస్. వెం కట్రాములు కోరారు. మండలంలోని 24 గ్రామ పంచాయతీలలో సర్వే గ్రామ కార్యదర్శులు నిర్వహిస్తున్నారని ఆయన 'ఆంధ్రజ్యోతి'కి ఇచ్చిన ఇంటర్వ్యూలో వెల్లడించారు.

మండలంలో ఇందిరమ్మ ఇళ్ల దరఖాస్తులు ఎన్ని ఉన్నాయి.?

కల్వకుర్తి మండలంలోని 24 గ్రామ పంచాయతీలలో 10,079 దరఖాస్తులు వచ్చాయి. గ్రామాలలో కార్యదర్శులు సర్వే నిర్వహిస్తున్నారు. ఇప్పటి వరకు 6,998 ఇందిరమ్మ ఇళ్ల దరఖాస్తులను సర్వే చేశారు. 69.543 శాతం పూర్త యింది. ఈ నెల 30వ తేదీ వరకు పూర్తి చేయాలని ప్రభుత్వ ఆదేశాలు ఉన్నాయి.

గ్రామాల్లో పారిశుధ్యం, తాగునీటి నిర్వహణ ఎలా ఉంది ?

గ్రామాల్లో పారిశుధ్య నిర్వహణ పకడ్బందీగా కొనసాగుతోంది. ప్రతీ గ్రామ పంచాయతీలో జీపీ పారిశుధ్య కార్మికులు పరిశుభ్రంగా ఉంచుతున్నారు. ప్రజలు సైతం పారిశుధ్య నిర్వహణలో భాగస్వాములు కావాలి. గ్రామాల్లో ప్రతీ ఇంటికి మిషన్ భగీరథ నీటిని కొళాయిల ద్వారా క్లోరినేషన్ చేసిన పరిశుభ్రమైన నీటిని అందిస్తున్నాం. ప్రజలకు ఇబ్బందిలేకుండా చూస్తున్నాం.

న్యూస్ బాక్స్

బాధిత కుటుంబాలను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే

వెల్దండ, డిసెంబరు 27(ఆంధ్రజ్యోతి) : అనారోగ్యంతో మృతిచెందిన చెదురుపల్లికి చెందిన మందగాళ్ల లక్ష్మమ్మ, వెల్దండకు చెందిన పుట్ట రామస్వామి కుటుంబాలను శుక్రవారం మాజీ ఎమ్మెల్యే గుర్క జైపాల్‌యాదవ్ పరామర్శించారు. ఈ సందర్భంగా మృతుల పార్థివదేహాలపై ఆయన పూలమాలలువేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ పుట్టరాంరెడ్డి, మాజీ సర్పంచ్ అంజయ్య, నాయకులు చల్ల మధుసూదన్‌రెడ్డి, జంగిలి యాదగిరి, నిరంజన్, పోలే అశోక్, చల్ల మధుసూదన్‌రెడ్డి, కొండల్ యాదవ్, వెంకటయ్య, లింగం, నాగయ్య, చలిచీమల నిరంజన్, జోగురవి, సహదేవ్ ఉన్నారు.

ఇసుక అక్రమ రవాణాను అరికట్టాలి : బీఆర్ఎస్

ఉప్పునుంతల డిసెంబరు 27 (ఆంధ్రజ్యోతి) : ఇసుక అక్రమ రవాణాను అరికట్టాలని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు కొత్త రవీందర్ రావు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉప్పునుంతల మండలం పెద్దాపూర్ గ్రామానికి చెందిన కొంతమంది కాంగ్రెస్ పార్టీ నాయకులు దుందుభీ నదికి ఆనుకొని ఉన్న వ్యవసాయ భూములను ఆసరా చేసుకొని యథేచ్ఛగా ఇసుక తరలిస్తు న్నాని, సంబధిత అధికారులు పట్టించుకోవడం లేదని ఆయన ఆరోపించారు.

నేటి నుంచి యూటీఎఫ్ రాష్ట్ర మహాసభలు

చారకొండ, డిసెంబరు 27 : నల్గొండ జిల్లా కేంద్రంలో శనివారం నుంచి మూడు రోజుల పాటు నిర్వహించే టీఎస్ యూ టీఎఫ్ 6వ రాష్ట్ర మహాసభలను విజయ వంతం చేయాలని టీఎస్ యూటీఎఫ్ రాష్ట్ర నేత ఎర్ర చెన్నయ్య, యూటీఎఫ్ మండల అధ్యక్ష, కార్యదర్శి మహిపాల్ నాయక్, రాంభీక్షమయ్యలు శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. మహా సభలకు ముఖ్య అతిథులుగా రాష్ట్ర మంత్రి కోమిటిరెడ్డి వెంకట్‌రెడ్డి, రాష్ట్ర మండలి చైర్మన్ గుత్త సుఖేందర్‌రెడ్డి, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి, ఎస్ఎఫ్ఐ జేఎన్‌యూ జాయింట్ కార్యదర్శి కుమారి అయిషి గోష్‌తో పాటు రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు చావ రవి, జంగయ్య, హాజరవుతున్నట్లు తెలిపారు. మండలంలోని ఉపాధ్యాయులు మహాసభలకు హాజరుకావాలని కోరారు.

కాంగ్రెస్ నాయకుడికి పరామర్శ



చంద్రయ్యను పరామర్శిస్తున్న మాజీ ఎంపీపీ సూర్యప్రతాప్‌గౌడ్

పెద్దకొత్తపల్లి, డిసెంబరు 27 (ఆంధ్రజ్యోతి) : గొంతు నొప్పితో ఆపరేషన్ చేయించుకొని హైదరాబాద్ ఎల్బీ నగర్‌లోని ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న కాంగ్రెస్ నాయకుడు చంద్రయ్య యాదవ్‌ను పెద్దకొత్తపల్లి మండల మాజీ ఎంపీపీ సూర్యప్రతాప్ గౌడ్ శుక్రవారం పరామర్శించారు. ఆస్పత్రికి వెళ్లి పరామర్శించి, కుటుంబ సభ్యులకు ధైర్యాన్నిచ్చారు. పరామర్శించిన వారిలో సుదర్శన్‌రెడ్డి, మాజీ ఉప సర్పంచు కొండల్‌రావు, మండ్ల సత్యనారాయణ, చిన్న బాలయ్య, బోడస్ నిరంజన్, గాలిరెడ్డి, చంద్రశేఖర్, ఫీల్డ్ అసిస్టెంట్ నాగరాజు, మేకల సుధాకర్, శంకర్, సత్యనారాయణ, రాజు, అంజి, షైబు పాల్గొన్నారు.

జమ్ము మొలిచి.. నీరు నిలిచి...

- **కేఎల్ఐ సబ్ కెనాల్ డి-1లో చివరి ఆయకట్టుకు అందని సాగునీరు**
- **తరచుగా తెగిపోతున్న కాల్వ కట్టలు**
- **మరమ్మతులు చేయించాలని కోరుతున్న రైతులు**

కోడేరు, డిసెంబరు 27 (ఆంధ్రజ్యోతి) : కేఎల్ఐ సబ్ కెనాల్ డి-1 కాల్వలో కంప చెట్లు, పిచ్చి మొక్కలు జమ్ము ఏపుగా పెరగడంతో సాగునీరు ముందుకు సాగడం లేదు. దీంతో చివరి ఆయకట్టుకు నీరు అందడం లేదు.

కాల్వల నిర్మాణం చివరి ఆయకట్టుకు నీళ్ల సరిపోయే విధంగా డిజైన్ చేయలేదు. చివరి ఆయకట్టుకు సాగునీరు అందాలనే ఉద్దేశంతో నీళ్లు ఎక్కువగా వదలడంతో తరచుగా కాల్వలు ఎక్కి పారడంతో అవి తెగిపోతు న్నాయి. ఇప్పటికైనా అధికారులు చివరి ఆయటక్టుకు



సాగునీరు అందే విధంగా కాల్వల మరమ్మతు చేయాలని రైతులు కోరుతున్నారు.

కాల్వలో పెరిగిన పిచ్చి మొక్కలు

కాల్వల వెంట దారి చేయాలి



కేఎల్ఐ సబ్ కెనాల్ డి-1లో కంప చెట్లు, పిచ్చిమొక్కలు, జమ్ము పెరిగి కాల్వలు తరచుగా తెగిపోతున్నాయి. నీళ్ల కాలువలు ఎక్కిపారి తరచుగా తెగిపోతున్నాయి. కాల్వలు తెగిపోవడంతో పం టలు నష్టం జరగడమే కాక పంట పొలాలు తెగిపోవడంతో నష్టం జరుగుతోంది. అధికారులు స్పందించి కాల్వల్లో జమ్ము, పిచ్చి మొక్కలు, కంప చెట్లు తొలగించి కాల్వల వెంట వాహనాలు వెళ్లడానికి దారి చేయాలి.

- ఇట్టే గోపాల్‌రెడ్డి, రైతు, నాగులపల్లి

కాల్వలో జమ్ము, పిచ్చి మొక్కలు తొలగిస్తాం

కాల్వల్లో కొంత వరకు పిచ్చి మొక్కలు, కంప చెట్లు తొలగించామని, ఇంకాకొంత పెండింగ్‌లో ఉంది. అది కూడా త్వరలో పూర్తి చేయిస్తాం. ప్రస్తుతం చివరి ఆయకట్టుకు సాగునీరు అందిస్తున్నాం. కాలువలను తరచుగా పర్యవేక్షిస్తూ అవి తెగిపోకుండా జాగ్రత్త తీసుకుంటున్నాం. ఎక్కడైనా తెగిపోయినా పర్యవేక్షిస్తున్నాం. రైతులు అందరికీ సాగునీరు అందిస్తాం. ప్రస్తుతం సాగునీటికి ఎలాంటి ఇబ్బంది లేదు.

- లక్ష్మి, ఇరిగేషన్ ఏఈ

మహాత్మా గాంధీ ఎత్తిపోతల పథకం సబ్ కెనాల్ పసుపుల, పానుగల్లు డి-1 కాల్వ మండల పరిధిలోని నాగులపల్లి శివారులో కాలువల్లో కంప చెట్లు, పిచ్చి మొక్కలు, జమ్ము ఏపుగా పెరిగి నీళ్లు ముందుకు పారడం లేదు. కాల్వల వెంట కనీసం మనుషులు కూడా వెళ్లడానికి తోవ లేకుండా ఉందని రైతులు వాపోతున్నారు. ప్రభుత్వం కాల్వల కోసం రైతుల దగ్గర భూమి సేకరించినప్పుడు కాల్వతో పాటు కాల్వల వెంట రైతులు ఇరిగేషన్ అధికారులు వెళ్లడానికి భూమి సేకరించారు. కానీ, కంప చెట్లు ఏపుగా పెరిగి వాహనాలు, రైతులు వెళ్లడానికి రావడం లేదు. అధికారులు స్పందించి కాల్వలో పిచ్చి మొక్కలు, జమ్ము, కంపచెట్లు తొలగిస్తూ కాలువల వెంబడి వాహనాలు వెళ్లడానికి దారి చేయాలి.

కార్మికులకు పెండింగ్ వేతనాలు చెల్లించాలి

- **ఎంపీడీవో కార్యాలయం ఎదుట గ్రామ పంచాయతీ కార్మికుల ధర్నా**

కొల్లాపూర్, డిసెంబరు 27 (ఆంధ్రజ్యోతి) : గ్రామ పంచాయతీ కార్మికులకు పెండింగ్ వేతనాలు చెల్లించాలంటూ కొల్లాపూర్ ఎంపీడీవో కార్యాలయం ముందు సీఐటీయూ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు ఈశ్వర్ మాట్లాడుతూ గ్రామ పంచాయతీ కార్మికులకు ఆరు నెలల పెండింగ్ వేతనాలు వెంటనే చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వేతనాలు రాకపోవడంతో కార్మికులు కడుపు మాడ్చుకొని ఆరు నెలల నుంచి కాలం వెళ్లదీ స్తున్నా రని ఆవేదన వ్యక్తం చేశారు. 51 జీవోను రద్దు చేసి, కనీస వేతనం 26వేల రూపాయలు ఇచ్చి, మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేసి, ప్రమాద బీమా సౌకర్యం రూ.10 లక్షలు చెల్లించి, కార్మికులు



ధర్నాలో మాట్లాడుతున్న సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు డి.ఈశ్వర్

మరణిస్తే దహన సంస్కారాల నిమిత్తం రూ.30వేలు, ఈఎస్ఐ, పీఎఫ్ సౌకర్యం కల్పించి, కార్మికులను పర్మినెంట్ చేయాలని కోరారు. వారి సమస్యలు పరిష్కరించాలని కోరారు. కార్యక్రమంలో గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్ మండల అధ్యక్షులు బాలస్వామి, ఉపాధ్యక్షుడు పరమేష్, వర్కింగ్ ప్రెసిడెంట్ బాలరాజు, వెంకటేష్ గౌడ్, మధు, తారు నరసింహ, జానకమ్మ, సాయమ్మ, బాలస్వామి, నరసింహ, వెంకటయ్య, చెన్నయ్య పాల్గొన్నారు.

భారత ఆర్థిక విప్లవానికి మార్గదర్శి మాజీ ప్రధాని


- **మన్మోహన్ సింగ్ సేవలు చిరస్మరణీయం**
- **అచ్చంపేట ఎమ్మెల్యే వంశీకృష్ణ**
- **జిల్లా వ్యాప్తంగా ఘన నివాళి**

నాగర్‌కర్నూల్‌టౌన్/ కొల్లాపూర్/ కల్వకుర్తి/ అచ్చంపేటటౌన్/ ఉప్పునుంతల/వెల్దండ/ పెద్దకొత్తపల్లి/ తెలకపల్లి/ చారకొండ/ బిజినేపల్లి/ తాడూరు/ మన్ననూర్/ పదర, డిసెంబరు 27 (ఆంధ్రజ్యోతి) : భారత ఆర్థిక విప్లవానికి మార్గదర్శి మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ అని, ఆయన సేవలు చిరస్మరణీయమని అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ అన్నారు. మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మృతి పట్ల ఎమ్మెల్యే సంతాపం వ్యక్తం చేశారు. పట్టణంలోని రాజీవ్ చౌరస్తాలో మన్మోహన్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ● ఉప్పునుంతలలో మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ చిత్ర పటానికి కాంగ్రెస్ శ్రేణులు క్యామ మల్లయ్య, రేణయ్య ఆధ్వర్యంలో పూలమాల వేసి నివాళులు అర్పించారు. ● నాగర్‌కర్నూల్‌లో జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు కాళ్ల నిరంజన్ ఆధ్వర్యంలో మన్మోహన్‌సింగ్ చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ● కొల్లాపూర్‌లో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి రంగినేని జగదీశ్వరుడు ఆధ్వర్యంలో దేశ మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ● కల్వకుర్తి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు బృంగి ఆనంద్‌కుమార్ ఆధ్వర్యంలో మన్మోహన్ సింగ్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మన్మోహన్‌సింగ్ చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. కల్వకుర్తిలోని పీఏసీఎస్ కార్యాలయంలో చైర్మన్ తలసాని జనార్దన్‌రెడ్డి ఆధ్వర్యంలో మన్మోహన్‌సింగ్ చిత్ర పటానికి పూల మాలలువేసి నివాళులర్పించారు. ● వెల్దండలో రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్‌రెడ్డి విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ మన్మోహన్‌సింగ్ ఆర్థిక మంత్రిగా, ప్రధానిగా దేశానికి ఆయన సేవలు చిరస్మరణీయమన్నారు. మండలకేంద్రంలో మన్మోహన్‌సింగ్ చిత్రపటానికి కాంగ్రెస్‌పార్టీ నాయకులు మోతీలాల్‌నాయక్, వెంకటయ్యగౌడ్ ఆధ్వర్యం లో పూలమాలలువేసి నివాళులర్పించారు. ● పెద్దకొత్తపల్లి బస్టాండ్ చౌరస్తాలో మన్మోహన్‌సింగ్ చిత్రపటానికి కాంగ్రెస్, ఇతర పార్టీల నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు తగిలి కృష్ణ, పార్టీ నాయకులు దండు నర్సింహ్మ, దండు చంద్రయ్య, శ్రీనివాస్‌రెడ్డి మండల సీపీఐ నాయకులు బాలస్వామిశెట్టి, సాయిలు నాయుడు, మాల మహానాడు జిల్లా అధ్యక్షుడు తగిలి వెంకటస్వామి కురుమయ్య, మండల యూత్ అధ్యక్షులు నాగబాబు, సురేష్ రావు, డబ్బా శివశంకర్, ఎల్లయ్య, అవగారి లక్ష్మయ్య పాల్గొన్నారు. ● తెలకపల్లి వివేకానంద చౌరస్తాలో కాంగ్రెస్ నాయకుడు, సింగిల్‌విండో వైస్ ప్రెసిడెంట్ మామిళ్లపల్లి యాదయ్య ఆధ్వర్యంలో మన్మోహన్‌సింగ్ చిత్ర పటానికి ఘన నివాళులర్పించారు. ● చారకొండ అంబేడ్కర్ చౌరస్తాలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు జమ్మికింది బాల్‌రాంగౌడ్ ఆధ్వర్యంలో మన్మోహన్‌సింగ్ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ● బిజినేపల్లి అంబేడ్కర్ చౌరస్తాలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మిద్దె రాములు ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మన్మోహన్ సింగ్ చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళ్లు అర్పించారు. ● తాడూరులో కాంగ్రెస్ నాయకులు మన్మోహన్‌సింగ్ చిత్రపటానికి ఘన నివాళి అర్పించారు. ● అమ్రాబాద్ మండలం మన్ననూరు గ్రామంలో సింగిల్ విండో డైరెక్టర్ పంబలి బుచ్చయ్య, మార్కెట్ డైరెక్టర్ నంది హన్మంత్‌రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ శ్రేణులు మన్మోహన్‌సింగ్ చిత్రపటం వద్ద ఘనంగా నివాళులర్పించారు.


● పదరలోని అంబేడ్కర్ విగ్రహం వద్ద యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు వి.హరికృష్ణ ఆధ్వర్యంలో మన్మోహన్ సింగ్ చిత్రప టానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.



అచ్చంపేటలో మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన ఎమ్మెల్యే వంశీకృష్ణ



పెద్దకొత్తపల్లిలో మాజీ ప్రధాని మన్మోహన్‌సింగ్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న కాంగ్రెస్ నాయకులు



కల్వకుర్తిలో మన్మోహన్‌సింగ్ చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులర్పిస్తున్న మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్‌కుమార్, కాంగ్రెస్ నాయకులు

ఎస్ఎస్ఏ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి

- **బహుజన ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్షుడు వెంకటేష్**

అచ్చంపేటటౌన్ డిసెంబరు 27 (ఆంధ్రజ్యోతి) : సమగ్ర శిక్షా అభియాన్ ఉద్యోగుల సమస్యలు ప్రభుత్వం పరిష్కరించాలని బహుజన ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్షుడు గాజుల వెంకటేష్ కోరారు. ఎన్నో రోజులుగా సమగ్ర శిక్షా అభియాన్ ఉద్యోగులు వారి సమస్యలు పరిష్కరించాలని ఆందోళన చేస్తున్నారని పేర్కొన్నారు. శుక్రవారం పట్టణంలో తన నివాసంలో ఏర్పాటు చేసిన సంఘం సమావేశంలో పాల్గొని మాట్లాడారు. సమగ్ర శిక్షా ఉద్యోగులు సమ్మెలో పాల్గొనడంతో కేజీబీ వీల్లో విద్యార్థులకు బోధన అందక విద్యార్థులు తీవ్రంగా నష్టపోతున్నారన్నారు. ప్రభుత్వం వెంటనే వారి సమస్యలు పరిష్కరించాలని కోరారు. కార్యక్రమంలో సంఘం నాయకులు రవీందర్, శ్రీనివాసులు, భూపతి కుమార్, రంజిత్ కుమార్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న గాజుల వెంకటేష్

గంధోత్సవ కమిటీ అధ్యక్షుడిగా అబ్బాస్ అలీ

అమ్రాబాద్, డిసెంబరు 27 (ఆంధ్రజ్యోతి) : రంగాపూర్ నిరంజన్ షావలి 120వ గంధోత్సవం నూతన కమిటీని అమ్రాబాద్ జామియా మసీద్ కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం మండల కేంద్రంలో ఎన్నుకున్నారు. గంధోత్సవ కమిటీ అధ్యక్షుడిగా అబ్బాస్ అలీ, ఉపాధ్యక్షులుగా అఫ్జల్, ఇస్మాయిల్, ప్రధాన కార్యదర్శిగా జహంర్, సహాయ కార్యదర్శులుగా కలీం, జావేద్‌లతోపాటు మరి కొంతమంది కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నారు. ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో నిర్వహించనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో స్థానిక జామియా మసీద్ కమిటీ అధ్యక్షుడు ఎండి దస్తగిరి, కమిటీ పెద్దలు పాల్గొన్నారు.

రైతులకు నష్ట పరిహారం ఇప్పిస్తా

- ఎమ్మెల్యే వంశీకృష్ణను కలిసిన రైతులకు భరోసా



ఎమ్మెల్యేను కలిసిన తాడూరు గ్రామ రైతులు

ఉప్పునుంతల, డిసెంబరు 27 (ఆంధ్రజ్యోతి) : కేఎల్ఐ కాల్వ కోసం భూములు కోల్పోయిన రైతులకు అధికారులతో మాట్లాడి పరిహారం ఇప్పిస్తామని ఎమ్మెల్యే వంశీకృష్ణ భరోసా ఇచ్చారు. మండలంలోని తాడూరు గ్రామంలో కేఎల్ఐ కాల్వ కోసం భూములు కోల్పోయిన రైతులకు నష్టపరిహారం ఇప్పించాలని శుక్రవారం పట్టణంలోని క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణను కలిసి కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేఎల్ఐ అధికారులతో, కలెక్టర్‌తో మాట్లాడి భూములు కోల్పోయిన రైతులకు నష్టపరిహారం అందించేందుకు కృషి చేస్తామన్నారు. రైతులు తిరుపతయ్య, చంద్రయ్య ఉన్నారు.

ప్రైవేట్ ఆసుపత్రులను పరిశీలించిన డీఎంహెచ్‌వో

కందనూలు, డిసెంబరు 27 (ఆంధ్రజ్యోతి) : జిల్లా కేంద్రంలోని పలు ఆసుపత్రులను శుక్రవారం డీఎంహెచ్‌వో డాక్టర్ స్వరాజ్యలక్ష్మి పరిశీలించారు. ఈ నెల 25న నాగర్‌కర్నూల్‌లో తెలకపల్లి మండలం ఆలేరు గ్రామానికి చెందిన గర్భవతి రాములమ్మ మృతికి కారణాల తెలుసుకునేందుకే విచారణ చేపట్టినట్లు తెలిపారు. గర్భిణి ప్రైవేట్ ఆసుపత్రికి వచ్చిన సమయం, ఆరోగ్య స్థాయి, చేసిన పరీక్షలు, చికిత్స, మందుల వివరాలు నమోదు చేసిన రికార్డులను తనిఖీ చేశారు. అనంతరం ప్రైవేట్ ఆసుపత్రిలో నిర్వహిస్తున్న సేవలు, చికిత్సలు, ఫీజులు, ల్యాబ్ పరీక్షలు, రోగుల రికార్డులను, వార్డులను, పరిశుభ్ర తను పరిశీలించారు. గర్భవతి రాములమ్మకు చికిత్సనందించిన ప్రైవేట్ ఆసుపత్రుల యాజమాన్యానికి నోటీసులను ఇచ్చారు. ఈ కార్యక్ర మంలో ప్రైవేట్ ఆసుపత్రుల డాక్టర్లు, డీపీవో రేణయ్య, హెచ్ఈవో నిరంజన్ తదితరులు పాల్గొన్నారు.



రాఘవేంద్ర హాస్పిటల్‌ను పరిశీలించి డాక్టర్‌తో మాట్లాడుతున్న డీఎంహెచ్‌వో స్వరాజ్యలక్ష్మి

గద్దర్ విగ్రహం ఏర్పాటు పనులు ప్రారంభం

కల్వకుర్తి, డిసెంబరు 27 (ఆంధ్రజ్యోతి) : కల్వకుర్తి పట్టణంలో గద్దర్ విగ్రహ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటుకు పిల్లర్ నిర్మాణ పనులు శుక్రవారం ప్రారంభమయ్యాయి. కల్వకుర్తి మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్‌కుమార్ పిల్లర్ నిర్మాణ పనులను ప్రారంభించి మాట్లాడారు. గద్దర్ విగ్రహం ఏర్పాటుతో ఆయన ఆశయాలను గుర్తు చేసుకుని కొనసాగించాలన్నారు. కార్యక్రమంలో విగ్రహ కమిటీ నాయకులు పి.శేఖర్, జంగయ్య, పలువురు కౌన్సిలర్లు, నాయకులు ఉన్నారు.



గద్దర్ విగ్రహానికి పిల్లర్ గుంత పనులు ప్రారంభిస్తున్న మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్‌కుమార్

విద్యారంగ సమస్యల పరిష్కారానికి పోరాటం

- **ఏబీవీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు శాంతన్**

అచ్చంపేట డిసెంబరు 27 (ఆంధ్రజ్యోతి) : విద్యారంగ సమస్యల పరిష్కారానికి నిరంతరం పోరాటం చేస్తామని ఏబీవీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు శాంతన్ అన్నారు. ఈ నెల 23 నుంచి 25 వరకు సిద్దిపేట జిల్లాలో జరిగిన అఖిల భార తీయ విద్యార్థి పరిషత్ 43వ, రాష్ట్ర మహా సభలలో తనను రాష్ట్ర కార్యవర్గ సభ్యునిగా ఎన్నుకున్నారు. సంఘం రాష్ట్ర అధ్యక్షుడు జానారెడ్డి ప్రకటించడంపై కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా శాంతన్ అచ్చంపేటలో విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్రంలో నెలకొన్న విద్యారంగ సమస్యలను కాంగ్రెస్ ప్రభుత్వం పరిష్కరించే వరకు ఏబీవీపీ రాజీలేని పోరాటం చేస్తుందన్నారు. నాపై నమ్మకంతో రాష్ట్ర కమిటీలోనికి తీసుకొన్నందుకు రాష్ట్ర నాయకులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. నల్లమలలో ఏబీవీపీని బలోపేతం చేస్తానని నిరంతరం విద్యార్థుల సమస్యల సాధన కోసమే పనిచేస్తానని ఆయన పేర్కొన్నారు.



మాట్లాడుతున్న ఏబీవీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు శాంతన్

బీజేపీలో చేరిన కాంగ్రెస్ నాయకుడు

పెద్దకొత్తపల్లి, డిసెంబరు 27 (ఆంధ్రజ్యోతి) : మండల పరిధిలోని పెద్దకార్పాముల గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకుడు బీన మోని లింగస్వామి ఆ పార్టీని వీడి భారతీయ జనతా పార్టీలో చేరారు. శుక్రవారం రంగారెడ్డి జిల్లా అమనగల్లు పార్టీ కార్యాలయంలో లింగస్వామికి బీజేపీ కండు వాను కప్పి పార్టీలోకి బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుజ్జుల ప్రేమేందర్ రెడ్డి, జాతీయ ఓబీసీ కమిషన్ మాజీ సభ్యుడు తల్లోజు ఆచారి, పార్టీ జిల్లా అధ్యక్షుడు ఎల్లేని సుధాకర్‌రావు ఆహ్వానించారు. ఈ సందర్భంగా లింగస్వామి మాట్లాడుతూ రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్‌కు ప్రజలు తగిన గుణ పాఠం చెబుతారని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా కార్యదర్శి గువ్వలి వెంకటయ్య, మండల అధ్యక్షుడు పధిర భీమేష్, సాతాని శ్రీను, మేకల శివ, మార్కండేయ, జగదీష్, గుండాల శివ, బంటుపల్లి శివ, బి.విష్ణు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



బీజేపీలో చేరిన లింగస్వామి

పాన్‌షాపులో చోరీకి పాల్పడిన దొంగల అరెస్టు

- రిమాండ్‌కు తరలింపు : ఎస్ఐ నరేష్

తెలకపల్లి, డిసెంబరు 27 (ఆంధ్రజ్యోతి) : పాన్‌షాపులో చోరీ చేసిన వ్యక్తులను అరెస్టు చేసి కోర్టు ముందు హాజరుపర్చిన సంఘటన మండలంలో చోటు చేసుకుంది. స్థానిక ఎస్ఐ బి.నరేష్ తెలిపిన వివరాల ప్రకారం.. మండల కేంద్రంలో ఈ నెల 13న బస్టాండ్ ఆవరణలో ఉన్న రమేష్ పాన్‌షాప్‌లో చోరీ జరగగా కేసు నమోదు చేసి విచారణ జరుగుతోంది. దొంగల విచారణలో భాగంగా శుక్రవారం మండల కేంద్రంలోని లింగాల వెళ్లే రోడ్డులో అనుమానాస్పదంగా తిరుగుతున్న ఐదుగురు వ్యక్తులను పట్టుకుని విచారించగా మండల కేంద్రంలోని రమేష్ పాన్‌షాపులో చింతకుంట్ల ఆంజనేయులు, బోరిగ అఖిల్, మరో ముగ్గురు బాల నేరస్తులు దొంగతనాన్ని తామే చేసినట్లు ఒప్పుకున్నట్లు ఎస్ఐ తెలిపారు. వీరిని నాగర్ కర్నూల్ న్యాయాధికారి ముందు హాజరుపర్చగా న్యాయాధికారి ఆదేశంపై రిమాండ్‌కు తరలించినట్లు ఎస్ఐ తెలిపారు.

డ్రంకెన్ డ్రైవ్‌లో ఇద్దరికి జైలు శిక్ష

- ఎస్ఐ మాధవరెడ్డి

కల్వకుర్తి, డిసెంబరు 27 (ఆంధ్రజ్యోతి) : డ్రంకెన్ డ్రైవ్‌లో ఇద్దరికీ న్యాయాధికారి జైలు శిక్ష విధించినట్లు ఎస్ఐ మాధవరెడ్డి తెలిపారు. ఇందుకు సంబంధించిన వివరాలు ఎస్ఐ కథనం ప్రకారం... కల్వకుర్తి మండలం తిమ్మరాసిపల్లి గ్రామానికి చెందిన శ్రీశైలం, నరేందర్‌లు డ్రంక్ అండ్ డ్రైవ్‌లో పట్టుబడ్డారు. వీరితో పాటు మరో ఆరుగురిని హాజరుపర్చామని పేర్కొన్నారు. శ్రీశైలంకు నాలుగు రోజుల జైలు శిక్ష, వంద రూపాయల జరిమానా, నరేందర్‌కు రెండు రోజుల జైలు శిక్ష, వంద రూపాయల జరిమానా విధించినట్లు ఎస్ఐ తెలిపారు.

పేదలకు సీఎంఆర్ఎఫ్ కొండంత అండ

కోడేరు, డిసెంబరు 27 (ఆంధ్రజ్యోతి) : సీఎంఆర్ఎఫ్ పథకం పేదలకు కొండంత అండ అని మాజీ సర్పంచు, కాంగ్రెస్ నాయకుడు నక్క వేణుగోపాల్‌యాదవ్ అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని బాబాయిపల్లి గ్రామంలో గ్రామ పంచాయతీ ఆవరణలో బాధితులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అనారోగ్యంతో బాధపడుతున్న పేదలకు కార్పొరేట్ వైద్యం అందించడానికి సీఎంఆర్ఎఫ్ ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మాజీ ఉపసర్పంచు లక్క రాములు, నాయకులు పి.నాగయ్య, బుగ్గస్వామి, చంద్రశేఖర్, రాజశేఖర్, కుర్మయ్య, రాజు, శంకర్ పాల్గొన్నారు.